# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 11, అక్టోబర్, 2022 16 పేజీలు


## పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి



గ్రీవెన్స్‌లో కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య

16లో..

## ఓరుగల్లులో మావోయిస్టుల అలజడి



**మావోల అరెస్టుతో ఉలిక్కిపడ్డ హన్మకొండ నగరం**

**నిఘా పెంచిన పోలీసులు**

**అడుగడుగున తనిఖీలు**

ప్రభాతవార్త ప్రతినిధి, హన్మకొండ: విప్లవాల పురిటిగడ్డ పోరుగల్లు అయిన ఓరుగల్లు ఒకప్పుడు నాటి పిపుల్స్‌వార్ నేటి మోవోయిస్టు, వారి అనుబంధ సంఘాలకు ఓరుగల్లు ఉమ్మడి జిల్లాతో పాటు హన్మకొండ నగరం కేంద్ర బిందువుగా ఉన్న విషయం విధితమే. తదనంతరం జరిగిన పరిణామాలు ప్రభుత్వ నిర్భందంతో మైదాన ప్రాంతాలను వదిలి సరిహద్దు రాష్ట్రమైన చత్తీస్‌గడ్ తదితర అటవీ ప్రాంతం ఉన్న రాష్ట్రాల్లోని అటవీ ప్రాంతానికే పరిమితం అయ్యారు.





2 లో..

## ఇద్దరు మవోయిస్టులు ముగ్గురు సానుభూతి పరులు అరెస్ట్

వరంగల్ క్రైమ్, ప్రభాతవార్త: సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన ఇద్దరు మావోయిస్టులతో పాటు ముగ్గురు సానుభూతి పరులను టాస్క్‌ఫోర్స్, హనుమకొండ పోలీసులు సంయుక్తంగా కలిసి అరెస్టు చేసారు. మావోయిస్టల నుండి 50 జిలిటెన్ స్టిక్స్, 50డిటోనేటర్లు, 74వేల రూపాయల నగదు, విప్లవ సాహిత్యం ఒక బోలెరో కారు, సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.





2లో..

## జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధి పనులను సత్వరమే పూర్తి చేయాలి



జిల్లా కలెక్టర్ కె. శశాంక

16లో..

## గిరిజనుల సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలి : పీఓ



16లో..

## కొప్పుల చలివాగు వంతెన నిర్మాణం పూర్తయ్యేదెప్పుడో..?



2 లో..

**ఏళ్లు గడుస్తున్నా సాగని పనులు**

**నీటిప్రవాహంతో ప్రాణాలు పోతున్నా పట్టింపులేని అధికారులు**

**ఇబ్బందుల్లో ప్రజలు**

శాయంపేట, ప్రభాతవార్త: శాయంపేట మండలంలో జోగంపల్లి - కొప్పుల గ్రామాల మధ్యలో చలివాగు బ్రిడ్జి పెద్ద సమస్యగా మారింది. 2019లో రూ.7కోట్ల నిధులతో కొప్పుల-జోగంపల్లి మధ్యన చలివాగుపై వంతెన నిర్మాణం పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. పనులైతే ప్రారంభించారు... కానీ త్వరితగతిన పనులుపూర్తి చేయకపోవడం.. నిర్లక్ష్యం వహించడంతో పిల్లర్ల దశ నుంచి పనులు ఆ కాంట్రాక్టర్‌కు తోచిన విధంగా చేపడుతూ మూడుసంవత్సరాల కాలం గడుస్తున్నా పనులు మాత్రం పూర్తి చేయకపోవడం ఏమిటని వివిధ గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

# ఓరుగల్లులో మావోయిస్టుల అలజడి

(మొదటి పేజీ తరువాయి..)

కొన్ని సందర్భాల్లో ఎదురుకాల్పుల్లో మరణించడం, ప్రధాన అగ్రనేతలు లొంగిపోవడం, నిర్భందం అధికమవడంతో మావోయిస్టు కార్యకలాపాలకు బ్రేకు పడింది. గత కొద్ది కాలంగా ప్రశాంతంగా ఉన్న ఓరుగల్లు ఉమ్మడి జిల్లాతో పాటు నగరంలో మావోల కదలికలతో నిఘా పెంచిన పోలీస్ వర్గాలు అప్రమత్తమై అడుగడుగున తనిఖీలతో మైదాన ప్రాంతాలతో పాటు అటవీ ప్రాంతాలైన గ్రామాల్లో సైతం జల్లెడ పడుతుండటం గోదావరి నది పరివాహక ప్రాంతం దాటి వచ్చి అడపాదడప వారి ఉనికి కోసం రహస్యంగా వారి కార్యకలాపాలు చేపడుతున్నారన్న నిఘా వర్గాల అనుమానం. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా అడుగున తనిఖీలు చేపడుతున్న నేపథ్యంలో అనారోగ్యంతో బాదపడుతున్న ఇద్దరు మావో దళ సభ్యులతో పాటు ముగ్గురు సానుభూతిపరులు అధునాతన వైద్యం కోసం చత్తీస్‌ఘడ్ నుండి ఆదివారం హన్మకొండ నగరానికి బొలోరా వాహనంలో వస్తున్నట్లు పక్కా సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్సు, పోలీసులు నగర సరిహద్దుల్లో తనిఖీలు చేపట్టగా ఇద్దరు దళ సభ్యులతో పాటు ముగ్గురు సానుభూతి పరులు సివిల్, టాస్క్‌ఫోర్స్ పోలీసులకు చిక్కారన్న వార్తలు దావనంలా వ్యాపించడంతో మావోలు అరెస్టు అయ్యారన్న సమాచారం ఒక్కసారిగా నగరమంతా వ్యాపించడంతో ఓరుగల్లు జిల్లాతో పాటు హన్మకొండ నగరం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఆదివారం సాయంత్రం వరకు మావోల అరెస్టును పోలీసులు దృవీకరించకపోవడం పలు వార్త పత్రికల్లో ఛానళ్లల్లో వార్తలు రావడంతో ఎట్టకేలకు సోమవారం పోలీసులు వారిని అరెస్టును చూపించారు. బొలోరా వాహనాన్ని సీజ్ చేశారు. కాగా అరెస్టు చూపించడంతో చత్తీస్‌ఘడ్‌లోని మావోయిస్టు దళ సభ్యుల, సానుభూతి పరుల కుటుంబాలు ఊపిరి పీల్చుకున్నాయి. అగ్రనాయకులు అదుపులోకి తీసుకున్నారన్న సమాచారం నగరంలో గుప్పు మనడంతో నగరంలో ఎప్పుడు ఏం జరుగుతుందో అన్న భయాందోళనలు అలుముకున్నాయి. కాగా గత కొంత కాలంగా మావోలు అధికార టిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులను టార్గెట్ చేయడం, రెక్కీ నిర్వహించారన్న వార్తలు వెలువడడం చాప క్రింద నీరులా మావోలు తమ కార్యాకలాపాలు కొనసాగిస్తున్నారన్న ఊహాగానాలు ఊపందుకున్నాయి. గతంలో ఎన్నడు లేని విధంగా మైదాన ప్రాంతాల్లో సైతం మావోలు సంచరిస్తున్నారన్న అనుమానాలకు పోలీసులు, ఓరుగల్లు ఉమ్మడి జిల్లా ప్రాంతాలను జల్లెడ పట్టడం మైదాన ప్రాంతాల్లో సైతం నిఘా పెట్టడం తెలంగాణలో మరో ఏడాదిలో ఎన్నికలు రాభోతున్న తరుణంలో మావోల కదలికలు, అధికార పార్టీ ప్రజాప్రతినిదుల నేతల్లో గుబులు అలుముకుంది. ఓరుగల్లు పోలీసులు చాకచక్యంగా వ్యవహరిస్తూ కట్టుదిట్టమైన చర్యలు చేపట్టడంతో వైద్యం కోసం నగరానికి రావాలన్న మావోలకు ఆదివారం జరిగిన సంఘటన ఎదురుదెబ్బ అని చెప్పవచ్చు. ఏదేమైనా అటవీ ప్రాంతానికే పరిమితమైన మావోల అలికిడి నగరానికి సైతం తాకడంతో రాభోయే రోజుల్లో ఏం జరుగబోతుందో అన్న ఆందోళనలో మావోయిస్టుపార్టీకి టార్గెట్‌గా ఉన్న ప్రజాప్రతినిధులు, ముఖ్యంగా అధికార పార్టీ నాయకులు జంకుతున్నారు.






# ఇద్దరు మవోయిస్టులు ముగ్గురు సానుభూతి పరులు అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి..)

అరెస్టు చేసిన వారిలో ఛత్తీస్ ఘడ్‌కు చెందిన మడకం ఉంగి అలియాస్ కమల, అసం సోహన్, మీచ అనిత గోడ్డి గోపాల, కందగుర్ల సత్యంలు ఉన్నారు. ఈఅరెస్టుకు సంబందించి సెంట్రల్ జోన్ డిసిపి అశోక్ కుమార్ వివరాలు వెల్లడిస్తూ ములుగు రోడ్డు ప్రాంతలో వాహనా తనిఖిలు నిర్వహిస్తుండగా అనుమాన స్పదంగా వస్తున్న బోలేరో వాహనాన్ని తనిఖి చేయగా కారులో పేలుడు పధార్థాలతో పాటు మావోయిస్టు పార్టికి సంబంధించిన సాహిత్యన్ని గుర్తించిన పోలీసులు తక్షణమే కారులో ప్రయానిస్తున్న ఇద్దరు మహిళలు డ్రైవర్ తో సహ మరో ముగ్గురు వ్యక్తులను విచారించి నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన సభ్యులు, సానుభూతి పరులుగా గుర్తించి అదుపులోకి తీసుకోవడం జరిగింది. పట్టుబడిన మావోయిస్టుల్లో ఉంగి అలియాస్‌కమల, దండకారుణ్య సౌత్‌జోన్ కమిటి సభ్యురాలు గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాదపడుతుండగా మెరుగైన వైధంకోసం ములుగు జిల్లా మీదగా నగరానికి వచ్చి చికిత్స చేయించుకుని తిరిగి చత్తీస్ ఘడ్‌కు ఆదివారం వెల్లేక్రమంలో పట్టుబడ్డారు. గతంలో పోలీసులకు మావోయిస్టులకు జరిగిన కాల్పుల్లో గాయపడిన మావోయిస్టులకు వైధ్యసేవలు అందించేవారు. ఉంగి అలియాస్ కమల 2017లో అగ్రనాయకులతో కలిసి చింతగుప్ప పోలీస్ స్టేషనన పరిదిలో బుర్మాపాల్ అటవి ప్రాంతంలో పోలీసులపై దాడిచేసి 25మంది పోలీసుల మృత్యువాతకు కారణం అయ్యారు. నిందితలు అనేక ఘటనల్లో సూత్రదారులుగా, పాత్రదారులుగా వ్యవహరించారని, కాంట్రాక్టర్ల నుండి, ఇతర సంపన్న వర్గాల నుండి పార్టీఫండ్ పేరుతో భారీగా వసూల్లుచేసి పార్టీకి అవసరమైన నిత్యవసర వస్తువులు, పేలుడు పదార్థాలు ఇతర జిల్లాలనుండి రహాస్యంగా కొనుగోలు చేసి సరపరా చేసెవారు. మావోయిస్టులను పట్టుకోవడంలో ప్రతిబ కనబరిచిన టాస్క్‌పోర్స్ డిసిపి వైభవ్ గైక్వాడ్, ఎసిపి జితెందర్ రెడ్డి, హన్మకోండ ఎసిపి కిరణ్ కుమార్, టాస్క్ ఫోర్స్ హన్మకొండ ఇన్స్‌పెక్టర్లు సురేష్ కుమార్, శ్రీనివాస్ జి, తదితర సిబ్బందిని అభినందించారు.

# కొప్పుల చలివాగు వంతెన నిర్మాణం పూర్తయ్యేదెప్పుడో..?

(మొదటి పేజీ తరువాయి..)

ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం మీదుగా కొప్పుల జోగంపల్లి, శాయంపేట, ఆత్మకూరు మీదుగా అటు హన్మకొండ ఇటు ములుగు వెళ్లడానికి రవాణాకు దోహదపడుతుంది. నిర్మాణం పనులు ఆగిపోవడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే శాయంపేట మండల ప్రజలకు, చుట్టుపక్కల గ్రామాల వారికి రవాణా సౌకర్యం మెరుగుపడడంతోపాటు వ్యాపార రంగానికి, వైద్యపరంగా మేలుజరగడమే కాకుండా సమయం, ఖర్చులు తగ్గుతాయి. వర్షాకాలంలో చలివాగు ప్రవాహం తీవ్రత పెరిగితే ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. గ్రామాల నుంచి ఎటు వెళ్ళలేని పరిస్థితి నెలకొంది. కొన్ని సందర్భాల్లో సకాలంలో ఆంబులెన్స్‌లు గ్రామాలకు చేరుకోలేక ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఉన్నాయి. వాగు దాటుతున్నా క్రమంలో నీటి ప్రవాహం పెరిగి గల్లంతై చనిపోయిన సంఘటనలు కూడా కోకొల్లలు ఉన్నాయి. ఇప్పటికీ వర్షాకాలంలో బిక్కుబిక్కుమంటు ప్రయాణం చేస్తూ వాగుదాటుతున్నారు. అట్టహాసంగా శిలాఫలకాన్ని స్థాపించి అనంతరం పనులు ప్రారంభించి మూడుసంవత్సరాలు గడుస్తున్నప్పటికీ పనులు పూర్తికాకపోవడం అధికారుల నిర్లక్ష్యం కారణమా..? లేక కాంట్రాక్టర్ల నిర్లక్ష్యమా..? అని ప్రజలు చర్చించుకుంటున్నారు. వెంటనే స్పందించి బ్రిడ్జి నిర్మాణం పనులు పూర్తి చేయించాలని ప్రజలు కోరుతున్నారు. ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే రాష్ట్ర ఆర్‌టీసీ భూపాలపల్లి–హన్మకొండ పరకాల, నర్సంపేట డిపోల నుంచి శాయంపేట మండలం మీదుగా బస్సులు నడపవచ్చునని, దీనివలన రాష్ట్ర ఖజానాకు మరింత ఆదాయంతోపాటు అటు ప్రజల కష్టాలు తీరనున్నాయి. ఇప్పటికైనా పాలకులు స్పందించి బ్రిడ్జి నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తిచేయాలని ప్రజలు కోరుతున్నారు.

### ప్రాణనష్టం జరుగుతున్నా అధికారులకు పట్టింపులేదు..:

బ్రిడ్జి నిర్మాణం జరుగుతుండగా సంవత్సరం క్రితం ఒక మత్స్యకారుడు అక్కడ కరెంటు వైర్లు తెగిపడి చనిపోయిన సంఘటన, గత పదిరోజుల క్రితం ఒక ప్రభుత్వ ఉద్యోగి కానిస్టేబుల్ అందులో పడి కొట్టుకపోయి మృతిచెందిన సంఘటనలు ఉన్నాయి.

### కాంట్రాక్టర్.. అధికారులు దాటవేత..:

నాలుగు నెలల క్రితం గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని బ్రిడ్జి దగ్గర కూర్చుని ధర్నా చేసిన క్రమంలో ఎంపీటీసీ, సర్పంచ్ కలిసి వాళ్లకు నచ్చచెప్పితే వినకుంటే అధికారులకు సమాచారం ఇవ్వగా ఏఈ, డీఈ కాంట్రాక్టర్ వచ్చి మూడునెలల్లో పూర్తిచేస్తామని చెప్పారని, మీరు ఇలా చేస్తే బ్రిడ్జి పూర్తిగా ఆగుతుందని దురుసుగా సమాధానం చెప్పిన డీఈ, ఏఈ అయినా కూడా ఇప్పటివరకు నాలుగునెలలు గడుస్తున్నా బ్రిడ్జి నిర్మాణం ముందుకు సాగడం లేదు.

– బ్రిడ్జి పనులు త్వరగా పూర్తిచేయాలి..: చింతల భాస్కర్ (కాంగ్రెస్‌పార్టీ మండల నాయకులు)

వర్షాకాలంలో ప్రజలు వ్యవసాయ పనులపై వాగుదాటి వ్యవసాయం చేసుకోవడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా సరైన రవాణా సౌకర్యం అవస్తలు పడుతున్నారు. ఇరు గ్రామాల వారే అత్యవసర పనుల కోసం ఎన్నోసార్లు తాడుసహాయంతో వాగు దాటాల్సి వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడింది. వాగుపై బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే అందరికి సౌకర్యంగా ఉంటుంది.

### – ప్రజల ఇబ్బందులు కాంట్రాక్టరుకు పట్టవా..: మేకల శ్రీనివాస్ (కొప్పుల ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు)

మండలానికి వెళ్లాలంటే చాలా ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఉంది. వాహనదారులు వాగు ప్రవాహం పెరగడంతో కొందరు చనిపోయారని ఘటనలు ఉన్నాయి. బ్రిడ్జి పనులు పూర్తిచేస్తే ఇరు గ్రామాల ప్రజల ఇబ్బందులు తొలగుతాయి. అధికారులు వచ్చి నామమాత్రంగా చూస్తూ వెళ్లిపోతున్నారు తప్ప బ్రిడ్జి పనులుపూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోకపోవడం లేదని ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది. అధికారులు త్వరగా బ్రిడ్జిని అందుబాటులోకి తేవాలి.

# కన్నులపండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీ తారా మచంద్రస్వామి వారి దేవ స్థానంలో భద్రాద్రి రామ య్య కళ్యాణం కన్నుల పండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేద మంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తు లను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు.

ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహావాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

# సమన్వయంతోనే అద్భుతమైన ప్రగతి

## స్వచ్ఛ సర్వేక్షన్‌లో జాతీయ స్థాయిలో జిల్లాకు గొప్ప గౌరవం : కలెక్టర్

కొత్తగూడెం, అక్టోబర్ 10 – ప్రభాతవార్త:

సమన్వయంతో అద్భుతమైన ప్రగతిని సాధిస్తున్నామని స్వచ్ఛసర్వేక్షన్‌లో జిల్లాకు వచ్చిన అవార్డుకు మన జిల్లాకు జాతీయ స్థాయిలో లభించిన గొప్ప గౌరవమని కలెక్టర్ అనుదీప్ అన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్‌లో జాతీయ స్థాయిలో 5, దక్షిణాధి రాష్ట్రాల్లో 3వ స్థాయిలో అవార్డు సాధించడం పట్ల సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులు అభినదన సభ నిర్వహించి కలెక్టర్‌ను శాలువాలు, బొకేలతో సన్మానించారు. రరగత ఏడాది దేశవ్యాప్తంగా ప్రకటించిన జాబితాలో మున్సిపాలిటీలు 300 స్థాయిలో ఉన్నాయని, ఈ ఏడాది ప్రకటించిన జాబితాలో పాల్వంచ 11, ఇల్లెందు 18, కొత్తగూడెం 25, మణుగూరు 53 స్థానాల్లో నిలిచినట్లు చెప్పారు. ప్రభుత్వ మార్గదర్శకాలను తూచా తప్పక పాటిస్తూ ప్రరజా ప్రతినిధులు, ప్రజలు, జిల్లా యంత్రాంగం సహకారంతో ముందుకు పోతున్నామని ఆయన వివరించారు. విపత్తులు వచ్చిన సందర్భంగా కష్టకాలంలో మొక్కవోని దీక్షతో పని చేస్తున్నామని, చేసిన పనులకు జాతీయస్థాయిలో గౌరవం లభించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కర్నాటి వెంకటేశ్వర్లు, జెడ్పీ సీఈవో విద్యాలత, డీఆర్‌డీవో మధుసూధన్‌రాజు, డీపీవో రమాకాంత్, సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు, ఇంటర్మీడియట్ అధికారి సులోచనారాణి, డీఆర్‌వోఅశోక్ చక్రవర్తి, ఆర్డీవో స్వర్ణలత, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సెలవులు ముగింపుతో పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

భద్రాచలం (ఐటిడిఏ) ప్రభాతవార్త:

దసరా సెలవులు అయిపోయి విద్యార్ధిని, విద్యార్థులు వారి పాఠశాలలకు చేరుకుంటునందున వాతావరణం మార్పు వల్ల విద్యార్థిని, విద్యార్థులు ఏమైనా అస్వస్థతకు గురి అయ్యే అవకాశం ఉన్నందున, సంబంధిత ఉపాధ్యాయులు పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, అలాగే ఎవరైనా పిల్లలు పాఠశాలలకు రాకపోతే సంబంధిత ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ చూపి వారి ఇండ్లకు వెళ్లి పిల్లలను తీసుకొని వచ్చేలా శ్రద్ధ తీసుకోవాలని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి(జనరల్) ఇన్చార్జి మరియు ఆర్‌సీఓ(గురుకులం) డేవిడ్ రాజ్ అన్నారు. ప్రాజెక్ట్ అధికారి గౌతమ్ పొట్రూ అధికారిక పనులపై వెళ్ళినందున, సోమవారం ఐటిడిఏ సమావేశం మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్‌లో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన గిరిజనుల నుండి ఆయన అర్జీలు స్వీకరించి తన పరిదిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి, మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన లబ్దిదారులకు ఐటిడిఏ ద్వారా లభించే సంక్షేమ పథకాలు సాధ్యమైనంత తొందరగా అందే విధంగా అధికారులు కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ సురేష్ బాబు, ఐటీడీఏ మేనేజర్ ఆదినారాయణ, గురుకులం సెల్ ఏవో నరేందర్, ఐటీడీఏ విభాగంలోని వివిధ శాఖల సిబ్బంది నాగభూషణం, చలపతి రావు, దుర్గయ్య, ప్రభాకర్‌రావు, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను మోసం చేస్తున్న
# శ్రీ చైతన్య పాఠశాల

**- ఆర్జెడీ ఆర్డర్స్‌ను బేఖాతరు చేస్తున్న శ్రీ నలంద పాఠశాల**

*తొర్రూరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త:*



డివిజన్ కేంద్రంలో శ్రీచైతన్య పాఠశాల ముసుగులో గత నాలుగు సంవత్సరాల నుండి ఎటువంటి అనుమతులు పొంద కుండా నడుస్తూ ఉన్నటువంటి శ్రీ నలంద పాఠశాల శ్రీచైతన్య పేరు మీదుగా చెలామణి చేస్తూ విద్యార్థులను మోసం చేస్తున్నారని విద్యార్థి సంఘ నాయకులు ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ నాయకులు తీవ్రంగా ఖండించారు. సోమవారం డివిజన్ కేంద్రంలో నాయకులు మాట్లాడుతూ ఇప్పటివరకు శ్రీ నలంద పాఠశాల అనుమతులు లేకుండా శ్రీ చైతన్య పాఠశాల పేరు మీద నడుపుతున్న పాఠశాలలో అంతర్గతంగా కొంతమంది సహకారంతో విద్యార్థుల భవిష్యత్తుని మోసం చేయడం పట్ల ధ్వజమెత్తారు. ఆర్జెడీ ఆర్డర్స్‌ను బేఖాతరు చేస్తూ పాఠశాలను నడుపుతున్న పాఠశాల యజమానులపై మరియు వారికి మద్దతు తెలుపుతున్న వారిపై కూడా తక్షణమే చర్యలు తీసుకొని, ఆ పాఠశాలను సీజ్ చేయాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బంధు మహేందర్, కేలోత్ సాయి కుమార్, బాలు, తదితరులు పాల్గొన్నారు.

## పోడు భూముల సర్వేలు
# పారదర్శకంగా నిర్వహించాలి

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, అక్టోబర్ 10, ప్రభాతవార్త:*



ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతాలలో సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాల కోసం చేస్తున్న సర్వేలు పారదర్శకంగా చేయాలని సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా జిల్లా కార్యదర్శి పాయం చిన్న చంద్రన్న అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టి, అనంతరం జిల్లా కలెక్టర్ కె. శశాంకకు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 వరకు సాగులో ఉన్న ఆదివాసి గిరిజన, ఇతర పేదలందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలన్నారు. అటవీ శాఖాధికారులు పంటలను ధ్వంసం చేసి రైతులను ఆర్థికంగా నష్టపరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోడు రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని అధికారులు అక్రమాలకు, అవకతవకలకు పాల్పడకుండా పారదర్శకంగా పట్టాలు ఇవ్వకపోతే ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రభాకర్, కొత్తపల్లి రవి, వీరన్న, సత్యం, వెంకటేశ్వర్లు, పైండ్ల యాకయ , వెంకన్న, కొమురయ్య, శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## చికిత్సపొందుతూ విద్యార్థి మృతి

*జఫర్‌గడ్, అక్టోబరు 10, ప్రభాతవార్త:*



మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికిచెందిన పులి కల్పన ఎంజీఎంలో చికిత్స పొందుతూ మృతిచెందడం జరిగిందని ఎస్ఐ మాధవ గౌడ్ గ్రామస్థులు తెలిపారు. వారి వివరాల ప్రకారం.. జఫర్‌గడ్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో కల్పన ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న దసర సెలవులకు ఇంటి వద్ద ఉంటుందని, కడుపునొప్పి భరించలేక ఈనెల6వ తేదీన ఇంట్లో ఉన్న గడ్డిమందు తాగిందని దీన్ని గమనించిన కుటుంబ సభ్యులు కల్పను వరంగల్ ఎంజీఎంకు తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందినట్లు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## వైభవంగా శ్రీదేవి, భూదేవి సమేత
# శ్రీవేటవెంకటేశ్వస్వామి హనుమంత సేవా

*గార్ల, అక్టోబర్10 ప్రభాతవార్త:*



బ్రహ్మోత్సవాలలో భాగంగా మూడవరోజు మండల పరిధి మద్రిగూడెం గ్రామసమీపంలోని వేట వెంకటేశ్వర స్వామి ఆలయంలో అర్చకులు సోమవారం రాత్రి శ్రీదేవి, భూదేవి, సమేత శ్రీవేట వెంకటేశ్వ రస్వామికి కపీశ్వర వాహ నంపై హనుమంత సేవా వైభవంగా జ . శ్రీవేట వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం ఆలయంలో అర్చకులు స్వామివారిని, అమ్మ వారలను పూల మాలలతో అలంకరించి ఉదయం నిత్యహోమం, బలిహరణం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం నిత్యహోమము, బలిహరణం జరిపించి అర్చకులు వేదమంత్రాలు, సన్నాయిమేళతాళాల నడుమ స్వామివారిని, శ్రీదేవి, భూదేవి అమ్మవారలకు పట్టువస్త్రాలు, పూలమాలలతో ఘనంగా అలంకరించి ప్రత్యేకంగా పూలతో అలంకరించిన కపీశ్వర వాహనంపై ప్రతిష్ఠించారు. రాత్రి గం.8.05లకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేటవెంకటేశ్వర స్వామి వారిని ఆలయ ఆవరణంలో అర్చకులు, భక్తుల జయహో, జయహో, గోవిందా.. గోవిందా..నామస్మరణాలతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. హనుమంతసేవా భక్తులు కనులారా వీక్షించి పునీతులైనారు. ఈకార్యక్రమంలో అర్చకులు రామాయణం రామాచార్యులు, యాదగిరి స్వామి, సనత్‌కుమారా చార్యులు, శ్రీనివాసామూర్తి, వెంకట రామస్వామి, సాయిఫణీంద్రస్వామి, భక్తులు, తదితరులున్నారు.

## విలేకరిపై అటవీశాఖ
# బీట్ అధికారి దాడి

*గంగారం, అక్టోబర్ 10, ప్రభాతవార్త*

**చంపుతానని బెదిరింపు**
**ఎఫ్‌బిఓపై చర్యలు తీసుకోవాలని పలువురి డిమాండ్**
**సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు**



ఏజెన్సీ ప్రాంతాల్లో అటవీ అధికారులు అమాయకులైన గిరిజనులపైనే కాకుండా జర నలిస్టులపై కూడా తమ ధాష్టీకాన్ని ప్రదర్శిస్తున్నారు. ప్రశ్నిస్తే చంపుతామని బెదిరిస్తున్నారు. పోడు భూమల సర్వే సందర్భంగా ఒక ఫారెస్టు బీట్ అధికారి ఏకంగా ఓ జర్నలిస్టుపైనే దాడికి పాల్పడ్డాడు. ఈ సంఘటన గంగారం మండలంలోని చింతగూడెం గ్రామంలో సోమవారం జరిగింది. గంగారం మండలానికి చెందిన ఓ దినపత్రిక విలేకరి పల్లె సురేష్‌పై అక్కడి ఫారెస్టు బీట్ అధికారి ధారావత్ రమేష్ భౌతికదాడికి పాల్పడ్డాడు. తనకు ఉన్న పోడు భూమిని సర్వే చేయాలని కోరినందుకు రెచ్చిపోయిన ఎఫ్‌బిఓ విలేకరి పట్ల అమర్యాదగా ప్రవర్తించడమే కాకుండా పరుష పదజాలంతో దూషిస్తూ దాడికి పాల్పడ్డాడు. ఛాతిపై బలంగా కొట్టడంతో సదరు విలేకరి విలవిలలాడుతూ కింద పడిపోయాడు. కింద పడిపోయిన తనపై బూటు కాలితో కూడా దాడి చేసాడని, అంతటితో ఆగకుండా చంపుతానంటూ గొడ్డలితో మీదికి రాగా చింతగూడెం గ్రామస్తులు అడ్డుకున్నారని విలేకరి సురేష్ విలపిస్తూ తెలిపారు. విలేకరిపై అకారణంగా ఎఫ్‌బిఓ జరిపిన దాడిని గ్రామస్తులు తీవ్రంగా ఖండించారు. జరిగిన సంఘటనపై విలేకరి సురేష్ పోలీసులకు ఫిర్యాదు చేసారు.

**ఎఫ్‌బిఓపై కఠిన చర్యలు తీసుకోవాలి: ఎంపిపి**

గంగారం మండలానికి చెందిన దినపత్రిక విలేకరి పల్లె సురేష్‌పై దాడి చేసిన ఫారెస్టు బీట్ అధికారి రమేష్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని గంగారం ఎంపిపి సువర్ణపాక సరోజన డిమాండ్ చేసారు. మండలంలోని పుట్టలభూపతికి చెందిన సోలం బాబును తీవ్రంగా కొట్టి మంచినీళ్ల అడిగితే మూత్రం పోసి ఇచ్చిన సంఘటన మరువకముందే చింతగూడెం గ్రామంలో జర్నలిస్టుపై జరిగిన దాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. అధికార బలంతో రైతులు, విలేకరుల పట్ల దాడులకు పాల్పడడం అప్రజాస్వామిక చర్య అన్నారు.

# నేరాలు-దారుణాలు



## మృతురాలి కుటుంబాన్ని
# పరామర్శించిన సొంటిరెడ్డి

*నెక్కొండ, అక్టోబర్ 10, ప్రభాతవార్త*



మండల కేంద్రంలో దుబ్బా నాగరాజు తల్లి దుబ్బా లక్ష్మి గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందగా టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రాచకొండ రఘు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, కొల్లి సుబ్బారెడ్డి, మూసిన శ్రీనివాస్, మెట్టు నరసింహారెడ్డి, వజ్రాల వెంకట్‌రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రావుల మహిపాల్‌రెడ్డి, వరంగల్ జిల్లా ఎన్ఎస్‌యూఐ ఉపాధ్యక్షుడు బోడ ప్రశాంత్‌నాయక్, నెక్కొండ సభ్యులు సింగం ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పిడుగు పడి వ్యక్తి మృతి

*డోర్నకల్, అక్టోబర్ 10, ప్రభాతవార్త:*



పిడుగు పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని బూర్గుపాడు గ్రామంలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన రెడ్డిబోయిన శేషయ్య (50) అనే వ్యక్తి గ్రామ శివారు ప్రాంతంలో మేకలను మేపుతున్న క్రమంలో సాయంత్రం వచ్చిన భారీ వర్షానికి పిడుగు పడడంతో అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.

## కుటుంబ కలహాలతో
# వ్యక్తి హత్య

*మొగుళ్లపల్లి, అక్టోబర్ 10, ప్రభాతవార్త*



కుటుంబ కలహాలతో వ్యక్తి హత్య గావింపబడిన సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని పర్లపెల్లి గ్రమాంలో సోమవారం చోటుచేసుకుంది. సిఐ పులి వెంకట్, ఎస్ఐ జే.శ్రీధర్ తెలిపిన వివరాల మేరకు..గ్రామానికి చెందిన కూరపాటి రాములు(55) గ్రామంలో కూలీ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. గత కొంతకాలంగా ఇంట్లో తరచూ గొడవలు జరుగుతుండేవి, గొడవలను మనసులో పెట్టుకొని మృతుడు భార్య రమ, కొడుకులు నరేష్, శ్రీనివాస్, కోడలు శిరీష కలిసి ఆదివారం రాత్రి కర్రలతో కొట్టి హత్య చేశారని మృతుడు సోదరుడు రాజేష: ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు, నిందితులను త్వరలోనే పట్టుకొని కోర్టులో హాజరుపరచడం జరుగుతుందని తెలిపారు.

## ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

*హన్మకొండ కలెక్టరేట్, అక్టోబర్ 10, ప్రభాతవార్త*



ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ సంధ్యారాణి అన్నారు. సోమవారం హన్మకొండ కలెక్టర్ కార్యాలయంలో సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ సంధ్యాకరాణి నిర్వహించారు. వివిధ సమస్యలపై వచ్చిన ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ ప్రజావాణి ద్వారా ప్రజలకు వెంటనే సేవలందించాలన్నారు. ప్రజావాణి కార్యక్రమం(90) దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో వాసుచంద్ర, డీఆర్డీవో ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస్‌కుమార్, డిఐసి జీఎం హరిప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సాంబశివరావు, డిపివో జగదీశ్వర్, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి మేన శ్రీను, జిల్లా అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు అంతర్జాతీయ బాలిక దినోత్సవం

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*

నేడు అంతర్జాతీయ బాలిక దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి ఎం.సబిత ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11గంటలకు జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించే కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి ఉపేందర్‌రావు హాజరవుతారన్నారు. అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా విద్య సంవత్సరంలో పదవ తరగతి ఇంటర్మీడియట్‌లో టాప్ టెన్త్ అర్హత సాధించిన 20మంది విద్యార్థినీలకు నగదు పురస్కారం అందచేయనున్నట్లు తెలిపారు. జిల్లా పంచాయతీ విద్య, వైద్యరోగ్యశాఖ, సీడీపీవోలు, సంబందిత శాఖ అధికారులు సకాలలో హాజరుకావాలని సబిత పేర్కొన్నారు.

## ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*



ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం(వరల్డ్ మెంటల్ హెల్త్ డే)ను పురస్కరించుకొని, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, వరంగల్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, కుటుంబ సంక్షేమ శాఖ సహకారంతో మల్లికాంబ మనోవికాస కేంద్రం, హన్మకొండలోని మేధో దివ్యాంగులైన చిన్నారులకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి జె.ఉపేందర్‌రావు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడుతూ దివ్యాంగులను ప్రతి ఒక్కరు అప్యాయతతో చేరదీయాలన్నారు. వారిని ఏ విషయంలోనూ తక్కువ చేసి చూడోద్దన్నారు. దివ్యాంగులకు సేవ చేస్తున్న సిబ్బందిని అభినందించారు. న్యాయ సేవలు సహకారం కోసం న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలన్నారు. తదుపరి అడీషనల్ డీఎంహెచ్‌వో డా.టి.మదన్‌మోహన్‌రావు మాట్లాడుతూ పిల్లలకు అన్ని రకాల రక్త పరీక్షలు చేసి, ఉచితంగా మందులు అందించడం జరుగుతుందని తెలిపారు. భవిష్యత్తులో వీరికి కావలిసిన అన్ని రకాల వైద్య సేవలకు మమ్మల్ని సంప్రదించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సబిత, డా.సి.ఉమారాణి, డా. మానస, అమ్య, ప్రోగ్రాం ఆఫీసర్ వాణిశ్రీ, ఎస్ సమ్మారావు, డా.తేజస్విని, డా.అనూష, భగవాన్‌రెడ్డి, మధురిమ, సంతోష్‌కుమార్, ఆశ్రమ నిర్వాహకులు ప్రొఫేసర్ పద్మ, బండ సదానందం, కోడం కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## రేవూరిని మర్యాదపూర్వకంగా కలిసిన చిన్న

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*



నర్సంపేట మాజీ శాసన సభ్యులు రేవూరి ప్రకాష్‌రెడ్డిని నూతనంగా బిజెవైఎం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన గోదాసి చిన్న మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రేవూరి చిన్నకు శుభాకాంక్షలు తెలిపి మిఠాయిని అందించారు. ఈ సందర్భంగా చిన్నా మాట్లాడుతూ బూత్ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు భారతీయ జనత యువ మోర్చా అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని ప్రధాని నరేంద్రమోడి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ భలోపేతానికి చేస్తానని తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## డయాలసిస్ పేషెంట్లకుపెన్షన్ మంజూరు కార్డులు పంపిణీ

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డయాలసిస్ పేషెంట్లకు పెన్షన్ మంజూరుకార్డులను జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య సోమవారం అందచేశారు. ప్రభుత్వ ఆస్పత్రి సమన్వయ పర్యవేక్షకులు డాక్టర్ సుగుణాకర్‌రాజు ఆధ్వర్యంలో ఐదుగురు డయాలసిస్ పేషెంట్లకు పెన్షన్‌కార్డులను కలెక్టర్ అందచేస్తూ నిరుపేదలకు ఆర్థికంగా ఖర్చు తగ్గించేందుకే ప్రభుత్వం డయాలసిస్ సేవలను అందుబాటులోకి తెచ్చిందని వివరిస్తూ రోగులు కూడా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జనగామ మండలం ఓబుల్‌కేశ్వాపూర్ గ్రామానికిచెందిన వ్యవసాయదారుడు ముక్క బాలనర్సయ్య, లింగాలఘణపురం మండలం చీటూరు గ్రామానికిచెందిన మేస్త్రీ చెలిపురం స్వామి, రఘునాథపల్లి మండలం మండేలగూడెంకు చెందిన వ్యవసాయ రైతు పిట్టల నరేందర్, జనగామ మండలం వడ్లకొండ గ్రామానికిచెందిన వంట మాస్టార్ కొలనుపాక సిద్దులు, పాలకుర్తి మండలం వావిలాల గ్రామానికిచెందిన టైలర్ వృత్తితో జీవిస్తున్న పాము సునీతలకు కలెక్టర్ పెన్షన్‌కార్డులు అందచేశారు. కార్యక్రమంలో టీం లీడర్ భాస్కర్, ఆరోగ్యమిత్ర రాంప్రసాద్, డయాలసిస్ డీఈవో సుస్మిత తదితరులు పాల్గొన్నారు.

## మోకు దెబ్బ జిల్లా ఉపాధ్యక్షుడిగా వెంకటేశ్వర్లు

*పాలకుర్తి, అక్టోబరు 10, ప్రభాతవార్త:*



జనహక్కులపోరాట సమితి (మోకుదెబ్బ) జనగామ జిల్లా ఉపాధ్యక్షుడుగా పాలకుర్తి మండలకేంద్రానికి చెందిన కమ్మగాని వెంకటేశ్వర్లును నియమించినట్లు సంఘం నాయకులు తెలిపారు. సోమవారం మండలకేంద్రంలోని సంఘం కార్యాలయంలో జనగామ జిల్లా అధ్యక్షులు గుండెబోయిన ఉప్పలయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోశాల వెంకన్న, రాష్ట్ర కార్యదర్శి మొలుగూరి యాకయ్యలు నియామక పత్రం అందచేశారు. ఈసందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జనగామ జిల్లాతోపాటు మండలంలోని గౌడజనుల గీతకార్మికుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషిచేస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం నాయకులు వెంకటేశ్, సోమన్న తదితరులు పాల్గొన్నారు.




## నారాయణ మృతి ఉపాధ్యాయ రంగానికి తీరని లోటు

*పాలకుర్తి, అక్టోబరు 10, ప్రభాతవార్త:*



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ యుటీఎఫ్ పూర్వ ప్రధాన కార్యదర్శిగా అధ్యక్షులుగా పనిచేసిన నాగేటి నారాయణ మృతి ఉపాధ్యాయ రంగానికి లోటు అని సంఘం జిల్లా కార్యదర్శులు వి.బాబయ్య చిక్కుడు శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఆయన మృతిపట్ల టీఎస్ యుటీఎఫ్ మండలశాఖ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నారాయణ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు. ఆయన మరణం ఉపాధ్యాయులను తీవ్ర దిగ్బ్రాంతికి గురిచేసిందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మండలశాఖ అధ్యక్షుడు డి.రాములు, ప్రధాన కార్యదర్శి చిదురాల రమేష్, పీజీహెచ్‌ఎం పోతుగంటి నర్సయ్య, సభ్యులు పి.రాంప్రనసాద్, కె.శ్రీనివాస్, చిట్యాల యాదగిరి, మధు బాలరాంనాయక్, ఉప్పలయ్య, అశోక్, శ్రీనివాస్, నర్సయ్య, హేమలత పాల్గొన్నారు.

## తహసీల్ కార్యాలయానికి తాళంవేసి నిరసన

*బచ్చన్నపేట, అక్టోబరు 10, ప్రభాతవార్త:*

సీఎం కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీ నెరవేర్చాలని కోరుతూ



వీఆర్‌ఏల రాష్ట్ర జాక్ పిలుపుమేరకు బచ్చన్నపేట మండల అధ్యక్షులు ఎద్దురామకృష్ణ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయానికి తాళంవేసి నిరసన తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వీఆర్‌ఏలు రోజులతరబడి సమ్మెచేస్తున్నా ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడం చాలాభాదకరం అన్నారు. రాష్ట్ర జాక్ పిలుపుమేరకు ఎమ్మార్వో కార్యాలయంకు తాళంవేసి నిరసన తెలియచేశామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు టి.శ్రీనివాస్, మహేష్, భాస్కర్, బాబు, ఆనంద్, శివరాములు, రాములు, గౌతమి, సుమలత, మమత, లక్ష్మి, నర్సింహులు, కొండయ్య, రామనర్సింహులు, ఈదయ్య, భిక్షపతి, గోపాల్, లింగయ్య పాల్గొన్నారు.

## పాడిపశువు మృతి.. శోకసంద్రంలో కుటుంబసభ్యులు

*రఘునాథపల్లి, అక్టోబరు 10, ప్రభాతవార్త:*

పాడి పరిశ్రమయే తమ కుటుంబానికి జీవనాధారమని, అనునిత్యం రేయింబవళ్లు పశువుల సేవలోనే ఉంటూ రఘునాథపల్లి మండలంలోని వెల్ది గ్రామానికిచెందిన యెడ్ల బాలయ్య పెంటమ్మలు వారి వృత్తి జీవనాధారంలో పాడిపశువుల పెంపకాన్ని మొదలు పెట్టారు. వారి కాలనుక్రమంగా ఐదుగురు కుమారులు పాడిపశువులను పోషిస్తున్నారు. వారి కుటుంబానికిపెద్ద దిక్కుగా 16సంవత్సరాలు కలిగిన పాడి ఆవు గత కొన్నిరోజులుగా నీరసంగా ఉన్న పాడి ఆవు సోమవారం తెల్లవారుజామున అకాల మరణం చెందడంతో వారి కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. సంఘటన తెలిసి గ్రామంలో ప్రతీ ఒక్కరు వారి ఇంటిని సందర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

# నర్సంపేట వార్త

# 22వేల ఎకరాల అటవీ భూముల సమస్యల పరిష్కారానికి సిద్ధం

## నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నర్సంపేట, అక్టోబర్ 10, ప్రభాతవార్త



నర్సంపేట నియోజకవర్గంలో 22వేల ఎకరాల్లో ఉన్న అటవీ భూసమస్య త్వరలో పరిష్కారం కానుందని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. నియోజకవర్గంలో ఎఫ్ఆర్‌సీ కమిటీ సభ్యులకు అటవీ హక్కుల సర్వేపై శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో 35 గ్రామపంచాయతీలకు అటవీ పోడు భూమి సమస్య ఉంన్నారు. ఇందులో ట్రైబల్స్ 3,726 మంది హక్కు పత్రాల కొరకు దరఖాస్తు చేసుకోగా, నాన్ ట్రైబల్స్ 3,985 మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం కలిపి 7,711 మంది పోడు భూమి సమస్య ఉండి హక్కు పత్రాల కొరకు దరఖాస్తు చేసుకున్నారని, ఈ భూమ్మీద 21 శాతం అడవులు ఉన్నాయని, అడవులపై ఆధారపడి జీవించే జాతులు ఉన్నాయని, వారు మనుగడ సాధించే క్రమంలో కొంత అటవీ సంపద తరగిపోతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అటవిని రక్షించేందుకు దేశవ్యాప్తంగా అనేక చట్టాలు ఉన్నప్పటికీ కొంత మేరకు చట్టాల ఉల్లంఘన జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన అనంతరం అనేక దీర్ఘకాలిక సమస్యలను ఒక్కోటిగా పరిష్కరిస్తూ వస్తున్నామన్నారు. దానిలో భాగంగానే పోడు భూములను సాగు చేస్తున్న రైతులకు హక్కు పత్రాలు ఇవ్వాలని కేసీఆర్ నిర్ణయించి, అసెంబ్లీలో ప్రకటించడం జరిగిందన్నారు. దాని ఫలితంగానే అటవీ హక్కుల కమిటీలు ఏర్పాటు చేయడం, సాగు దారుల నుండి దరఖాస్తులు స్వీకరించడం పరిశీలించడం ఇప్పుడు సర్వే వరకు ఆ ప్రక్రియ కొనసాగుతూ వచ్చిందన్నారు. త్వరలో నిజమైన హక్కుదారులను గుర్తించి హక్కు పత్రాలు ఇవ్వడం జరుగుతుంన్నారు. అటవీ హక్కు చట్టం ప్రకారం 2005వ సంవత్సరం కరంటే ముందు నుండే పోడు భూములను సాగు చేస్తున్న వారికే హక్కు పత్రాలను జారీ చేసే ఆస్కారం ఉంది. ఇది చట్టంలో స్పష్టంగా పొందుపరిచిన అంశం. 2005 తరాత్వత కొత్తగా ఎవరు అటవీని నరికి పోడు భూములను సాగు చేసిన వారికి మాత్రం హక్కు పత్రాలను జారీ చేసే విషయంలో ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. ఈ సర్వే అనంతరం ప్రతి ఒక్కరి దరఖాస్తులను సీరియస్‌గా మానిటరింగ్ చేసి గ్రామ సభల ద్వారా ఎంపిక జరుగుతుందని తెలిపారు.. అటవీ సంపదను పరిరక్షించుట మన అందరి బాధ్యత కనుక కొత్తగా ఎవరూ పోడును నరకడానికి సిద్ధపడవద్దని కోరారు. ఫారెస్ట్ అధికారులు పోడు భూమి సాగుదారులకు ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు వార్తలొస్తున్న క్రమంలో వారి పట్ల మానవత దృక్పథంతో మెలగాలని అటవీని ఏ విధంగా కాపాడుకుంటామో వాటిపై ఆధారపడిన జీవించే జాతుల పట్ల గౌరవంతో మెలగాలని ఫారెస్టు అధికారులను కోరారు. సర్వే ప్రక్రియ ద్వారా హక్కుదారులను గుర్తించుట హక్కు పత్రాలు జారీ చేయుట, మొదలగు విషయాల్లో పారదర్శకత వహించాలని అధికారులను ఇటు ప్రజా ప్రతినిధులను ఈ సందర్భంగా కోరడం జరిగింది. సర్వే జరుగు క్రమంలో సాగులో ఉండి దరఖాస్తు చేసుకొన్న ప్రతి ఒక్కరు అధికారులకు సహకరించాలని, భూ వివరాలను తెలిపే క్రమంలో కచ్చితత్వాన్ని పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంబంధిత జిల్లా స్థాయి అధికారులు, నియోజకవర్గ ఎంపిపిలు, జడ్పిటిసిలు, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు ఇతర ప్రజాప్రతినిధులు, ఫారెస్ట్, రెవిన్యూ, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# అనాథ విద్యార్థులకు గురుకులంలో సీటు కల్పించాలి

నర్సంపేట, అక్టోబర్ 10, ప్రభాతవార్త



నూతనంగా ఏర్పాటు చేసిన మహాత్మజ్యోతిరావుపూలే గురుకుల పాఠశాలలో 2022-2023 విద్యా సంవత్సరంలో తల్లిదండ్రులు కోల్పోయిన విద్యార్థులకు ఆర్సీవో పరిధిలో అడ్మీషన్ అవకాశం కల్పించాలని ఆర్సీవో ద్వారా తెలంగాణ మహాత్మజ్యోతిరావుపూలే గురుకులాల కార్యదర్శి మల్లయ్యబట్టుకు వినతిపత్రం అందించారు. అనంతరం ఎబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నూతనంగా ఏర్పాటు చేసిన మహాత్మజ్యోతిరావుపూలే గురుకుల పాఠశాల ఉమ్మడి వరంగల్ జిల్లాలో తల్లిదండ్రులు కోల్పోయి దారిద్ర రేఖ దిగువ ఉన్న విద్యార్థినీ విద్యార్థులకు రీజినల్ కోఆర్డినేటర్ పరిధిలో అదడ్మీషన్ అవకాశం కల్పించాలని అన్నారు. చాలా మంది తల్లిదండ్రులు కోల్పోయిన విద్యార్థినులు విద్యాభ్యాసం కోసం వరంగల్ కోఆర్డినేటర్ పరిధిలో దరఖాస్తు చేసుకోగా ఆర్సీవో మా పరిధిలో లేదని చెప్పడంతో అనాథలైన పేదద విద్యార్థులు హైదరాబాద్‌కు వెళ్లలేని పరిస్థితి నెలకొందని కావున ఇట్టి విషయంపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి తల్లిదండ్రులు కోల్పోయిన విద్యార్థులకు ఆర్సీవో పరిధిలో ఆర్మీషనల్ అవకాశం కల్పించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో రాజు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన పెన్షన్‌దారులకు డబ్బుల పంపిణి

నర్సంపేట, అక్టోబర్ 10, ప్రభాతవార్త



నర్సంపేట మండలం రామవరం గ్రామపంచాయతీ పరిధిలో నూతన ఆసరా పెన్షన్ లబ్ధిదారులకు సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కొడారి రవి డబ్బులు అందించారు. వికలాంగులకు, వృద్దులకు, వితంతువులకు, గీతాకార్మికులకు, ఒంటరి మహిళలకు తొలిసారిగా పెన్షన్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో ఒకటో వార్డు సభ్యులు వడ్డకొండ కిషన్, ఐదో వార్డు సభ్యులు రజిత, పంచాయతీ కార్యదర్శి వీరేష్‌కుమార్, పోలీస్ ఆఫీస్ సిబ్బంది, పెన్షన్ దారులు తదితరులు పాల్గొన్నారు.

# కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



బూర్గంపహాడ్ మండలం భాస్కర్ నగర్ గిరిజన తండా వాసులు, గిరిజనులకు పోడుభూమి పట్టాలు ఇస్తాం అని హామీ ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకి భాస్కర్ నగర్ బంజారా నివాసుల ఆధ్వర్యంలో సోమవారం పాల అభిషేకం చేశారు. ముఖ్య అతిధిగా బూర్గంపహాడ్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గోపిరెడ్డి రమణా రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ శ్రీను నాయక్, భాస్కర్ నగర్ బంజారా నివాసులు పాల్గొన్నారు.

# వీఆర్ఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

దుగ్గొండి, అక్టోబర్ 10, ప్రభాతవార్త



వీఆర్ఏలకు ఉద్యోగ భద్రత కల్పించి ఆదుకోవాలని వీఆర్ఏల సంఘం మండల శాఖ అధ్యక్షుడు తాళ్ల సారయ్య అన్నారు. రాష్ట్ర జెఏసి పిలుపు మేరకు స్థానిక తహ సీల్దార్ కార్యాలయాన్ని సోమవారం వీఆర్ఏలు దిగ్బందం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 78 రోజుల నుండి నిరవదిక సమ్మెలు చేస్తున్నా పాలకులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీలో ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో పర్లపెల్లి రవీందర్, తెప్ప పైడి, దాసరి సారంగం, కీసరి ఎల్లయ్య, గై నాగరాజు, కుమారస్వామి, గూబ రంజిత్, సుద్దపల్లి రాజు, పూజరి స్రవంతి, బందెల శ్రీనివాస్, రావుల బిక్షపతి, సుధాకర్, సంజీవ, ఐలు స్వామి, శ్రీలత, నర్సయ్య, మురళి, శ్రీమాత, పాషా, రమేష్, సదానందం పాల్గొన్నారు.

# తహశీల్దార్ గేటు వద్ద బైఠాయించిన వీఆర్ఏలు

చెన్నారావుపేట, అక్టోబర్ 10, ప్రభాతవార్త



చెన్నారావుపేట తహసీల్దార్ కార్యాలయం వద్ద వీఆర్ఏలు బైఠాయించి ఆందోళన చేపట్టారు. న్యాయపరమైన డిమాండ్ల సాధన కోసం వీఆర్ఏలు చేపట్టిన నిరవదిక సమ్మె సోమవారం నాటికి 75వ రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగానే వీఆర్ఏలు ఉదయమే తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుంది. గేటుమూసివేసి అక్కడే బైఠాయించారు. రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాలను నిరసిస్తూ నినాదాలు చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తాము సమ్మె చేస్తున్నామన్నారు. ఐనా ప్రభుత్వం పట్టించుకోక పోవడం విచారకరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి చర్చలకు పిలువాలని, లేనిపక్షంలో దీక్షలు కొనసాగిస్తామన్నారు. విఆర్ఏల జెఏసి మండల కన్వీనర్ శీలం రాజు, కో చైర్మన్ చాగంటి శివకోటి, కొరె శోభారాణి, రమేష్, సునిల్, కృష్ణప్రసాద్, శ్రీనివాస్, శ్రీలత, సునిల్, రాజశేఖర్ జ్యోతి, స్రవంతి పాల్గొన్నారు.

# కరెన్సీపై అంబేద్కర్ చిత్రాన్ని ముద్రించాలి

చెన్నారావుపేట, ప్రభాతవార్త



భారత కరెన్సీపై అంబేద్కర్ ముఖ చిత్రాన్ని ముద్రించాలని మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు సాదు నర్సింగరావు అన్నారు. సోమవారం చెన్నారావుపేట మండల కేంద్రంలోని పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, భారత ఆర్థిక వ్యవస్థ రూపశిల్పి మొట్టమొదటి ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేసిన భారతదేశ బడుగు బలహీన వర్గాల నాయకుడు, విద్యార్థిదశలో కేవలం 32 ఏళ్ల వయసులో ఉన్నప్పుడు డా.బిఆర్ అంబేద్కర్ రాసిన ఒక పుస్తకం భారత ఆర్థిక వ్యవస్థకు మూలస్థంభంగా నిలిచిందన్నారు. లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో డాక్టరేట్ డిగ్రీ కోసం ఆయన చేసిన పరిశోధన ఈ పుస్తక రూపంలో ఆవిష్కృతమైందని, ఆ పుస్తక సారాంశం ఆధారంగా రాసి 1923లో లండన్‌లో వెలువరించిన ది ప్రాబ్లమ్ ఆఫ్ రూపీ పుస్తకం భారత, బ్రిటీష్ ఆర్థికవ్యవస్థలు బలపడడానికి సహకరించిందన్నారు. దీనిపై జరిగినచర్చల అనంతర కాలంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏర్పాటుకు బాటలు పరిచాయన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత దేశానికి అందించిన సేవలను గుర్తించి ఆయన చిత్రాన్ని కరెన్సీనోట్లపై ముద్రించి ఆయనకు సముచితస్థానం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

# తహశీల్దార్ కార్యాలయాన్ని దిగ్బందించిన వీఆర్ఏలు

పర్వతగిరి, అక్టోబర్ 10, ప్రభాతవార్త



తమ న్యాయపరమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వీఆర్ఏలు సోమవారం తమసీల్దాక్ కార్యాలయాన్ని దిగ్భందించారు. ఈ సందర్భంగా జిల్లా జాక్ కో కన్వీనర్ దాసరి రాజు, మండల జాక్ చైర్మన్ పి.రమేష్, మండల జాక్ కన్వీనర్ చిదురు రాజులు మాట్లాడుతూ గత 78 రోజులు వీఆర్ఏలు నిరవదిక సమ్మె చేస్తూ ఆర్థికంగా చితికి పోయి ఎంతో మంది వీఆర్ఏలు మృతిచెందినా కూడా క్షేత్ర స్థాయిలో పనిచేసే వీఆర్ఏలపై ప్రభుత్వం ఏమాత్రం కనికరింపు లేకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికేనా తమ సమస్యల పరిష్కారం దిశగా ప్రభుత్వం కృషి చేయాలని వారుకోరారు.

## జర్నలిస్టుల సమస్యలు తీర్చాలని కలెక్టర్‌కు వినతి

### జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, జర్నలిస్టు బంధు ఇవ్వాలి

### టిడబ్ల్యూజెఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యులు పిట్టల మధు సూదన్

*ములుగు, అక్టోబర్ 10, ప్రభాతవార్త :*

ములుగు జిల్లాలోని అర్హులైన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ జర్నలిస్టుందరికి ఇండ్లు, ఇంటి స్థలాలు, అక్రిడేషన్ కార్డులు, జర్నిలిస్టు బంధు తదితర డిమాండ్స్ అమలు చేయాలని టిడబ్లూజెఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యులు పిట్టల మధుసూదన్ అన్నారు. జర్నలిస్టుల సమస్యలు తీర్చాలని టిడబ్ల్యూజెఎఫ్ ములుగు జిల్లా అధ్యక్షులు నర్రా రఘువీర్, కార్యదర్శులు సామ బుచ్చిరెడ్డిల ఆధ్వర్యంలో జర్నలిస్టులు సోమవారం జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్యకు పలు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టు పిట్టల మధుసూదన్ మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇంటి స్థలాలు, డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వాలని, జర్నలిస్టు బంధు ఇవ్వాలని అన్నారు. సుప్రీం కోర్టు తీర్పు మేరకు ప్రభుత్వం నుండి ఇళ్లు, ఇళ్ల స్థలాలు పొందెందుకు చాలా ఏళ్లుగా ఎదురు చూస్తున్నారని ఆయన తెలిపారు. చిన్న పత్రికలకు కూడా అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని, జిల్లాలో ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని అన్నారు. బస్ పాసులు, రైల్వే పాసులపై 100 శాతం రాయితీ ఇవ్వాలని, ఆర్టీసీ బస్ పాస్‌లో డీజిల్ సెస్, టోల్ గేట్ ఫీజ్ ఎత్తి వేయాలని ఆయన తెలిపారు. జర్నలిస్టు లపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, దాడులకు పాల్పడితే ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా శిక్షించాలని, జర్నిలిస్టులు మరణిస్తే రూ. 25 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, కుటుంబానికి రూ. 5 వేలు పెన్షన్ ఇవ్వాలని, రిటైర్డు జర్నలిస్టులకు రూ.5 వేల పెన్షన్ సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ఎండీ. షఫీ, సుంకరి సంపత్, గుర్రపు శ్రీధర్, జాలిగపు శ్రీనివాస్, శ్రీధర్ రావు, పెండ్యాల ఇందిరా దేవి, పడమటింటి నగేష్, వీరయ్య, శ్రీనివాస్, జలీల్, రామస్వామి, వెంకన్న, రమేష్, రాజేష్, సంద బాబు, తిరుమల్ రెడ్డి, కొమురయ్య, సంతోష్‌తో పాటు 50 మంది జర్నలిస్టులు పాల్గొన్నారు.



## 13 ఏళ్లు పూర్తి చేసుకున్న సబ్ రిజిస్ట్రార్

### ప్రజా సంఘాల జేఏసి ఆధ్వర్యంలో సన్మానం

### మరో మథర్ తెరిసా తస్లీమా మహ్మద్

### జెఏసి చైర్మన్ ముంజాల భిక్షపతి గౌడ్

*ములుగు, అక్టోబర్ 10, ప్రభాతవార్త :*

ములుగు, భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ మహ్మద్ తస్లీమా ములుగు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో విధుల్లో చేరి 13 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం ప్రజా సంఘాల జేఏసి చైర్మన్, ములుగు జిల్లా సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ముంజాల భిక్షపతి గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి తస్లీమాను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం విధి నిర్వహణతో పాటు ప్రజా సేవలో ముందుకు పోతున్న తస్లీమా అభినందనీయురాలని అన్నారు. పేదలకు, అనాథలకు, అభాగ్యులను, విద్యార్థులను, వృద్ధులతో పాటు ఎంతో మందిని ఆదుకున్నారని ఆయన తెలిపారు. సెలవుల్లో సైతం వరి నాటు వేయడం, ట్రాక్టర్ నడపడం, గొర్రు కొట్టి దుక్కి చేయడం వంటి కూలీ పనులు చేస్తూ వచ్చిన డబ్బులను అనాథలకు ఖర్చు చేస్తుందని ఆయన పేర్కొన్నారు. నీతి నిజాయితికి మారుపేరుగా నిలిచిన తస్లీమా మహ్మద్ 24 గంటలు ప్రజా సేవకే అంకితమైందని, ఎంతో మందికి ఆదర్శనీయురాలని భిక్షపతి తెలిపారు. తన తండ్రి స్మారకంగా సర్వర్ చారిటబుల్ ట్రస్టు స్థాపించి ఎంతో మందికి చేయూతనిస్తుందని ఆయన అన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో బిఎస్‌పి నాయకులు శనిగరపు నరేష్, బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు చింతనిప్పుల బిక్షపతి, విశ్వనాథ్, దస్తావేజు లేఖరి సుజాత తదితరులు పాల్గొన్నారు.



## మత్సకారుల ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తున్న కేసిఆర్

### రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షులు పల్ల బుచ్చయ్య

### జడ్పీటీసీ గై రుద్రమ దేవి, ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య

*వెంకటాపూర్, అక్టోబర్ 10, ప్రభాతవార్త :*

మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి ముఖ్యమంత్రి కేసిఆర్ కృషి చేస్తున్నారని రైతు బంధు సమతి జిల్లా అధ్యక్షులు పల్ల బుచ్చయ్య అన్నారు. వెంకటాపూర్ మండల కేంద్రంలో 6.37 లక్షల చేప పిల్లలను జడ్పీటీసీ గై రుద్రమ దేవి అశోక్, ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్యల చేతుల మీదుగా మండలంలోని మత్స్యకారుల సంఘాలకు చేప పిల్లలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పల్ల బుచ్చయ్య మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మత్స కారులను ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చేసేందుకు ఉచితంగా చేప పిల్లలతో పాటు పలు సంక్షేమ పథకాలు రూపొందిస్తున్నారని తెలిపారు. మండలంలో 28 చెరువులో 6.37,500 బంగారు తీగ, బొచ్చె, రోహువు రకాలకు చెందిన చేప పిల్లలను అందించడంతో మత్స్యకారులు లబ్ధి జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ సారంగపాణి, డిసిసిబి డైరెక్టర్ మాడుగుల రమేష్, పిఎసిఎస్ చైర్మన్ కాసర్ల కుమారస్వామి, సర్పంచ్ మేడబోయిన అశోక్, ఎంపీటీసీలు జంగిలి శ్రీలత రవి, కందారపు మధూకర్, రైతు బంధు సమితి జిల్లా నాయకుడు కూరేళ్ల రామాచారి, మత్స్య సహకార సంఘాల అధ్యక్షులు సాద శంకర్, కొంతం రాజయ్య, కట్ట సమ్మయ్య, తీగల వీరన్న, ఫిషరీష్ ఫీల్డ్ ఆఫీసర్ టి. రమేష్, ఫిషరీస్ ఫీల్డ్ అసిస్టెంట్ మౌనిక, ఫిషరీస్ సిబ్బంది కృష్ణ, సదయ్య పాల్గొన్నారు.



## బోదర వాగులో ప్రమాదకర గుంత

### ఇబ్బందుల్లో ప్రజలు

*వెంకటాపూర్, అక్టోబర్ 10, ప్రభాతవార్త :*



వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీ దేవిపేట, బూర్గుపేట గ్రామాల మధ్యలోని బోదర వాగులో స్లాబ్ కల్వర్టుపై ప్రమాదకర గుంత ఏర్పడింది. నిత్యం ఈ మార్గం గుండా ప్రజలు, వాహన చోదకులు వెళ్తుండగా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. సుమారు 50 ఏళ్ల క్రితం నిర్మించిన లో లెవల్ స్లాబ్ కల్వర్టు మారేడు గొండ మత్తడి వరద నీటికి స్లాబ్ కల్వర్టు పైన గుంతలు ఏర్పడటంతో పాటు బిటి రోడ్డు ఇరువైపు కట్ అయింది. వాహన చోదకులు వెళ్లాలంటే నానా అవస్థలు పడుతున్నారు. కనీస మరమ్మతులు చేపట్టిన సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కనీస మరమ్మతులను చేపట్టి ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.






## బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రమాద భీమా చెక్క పంపిణీ

*ఏటూరు నాగారం, అక్టోబర్ 10, ప్రభాతవార్త:*



ఏటూర్‌నాగారం మండలంలోని చిన్నబోయినపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త సోడి ఇరుమయ్య రోడ్డు ప్రమాదానికి గురై మరణించగా, బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం కలిగి ఉన్నందున్న రూ.2 లక్షల ప్రమాధ భీమాను అతని భార్య సోడి రవణకు అట్టి రూ. 2 లక్షల చెక్కును సోమవారం బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్ మరియు నాయకులు, కార్యకర్తలతో కలి సి అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పి కో ఆప్షన్ సభ్యురాలు వలియాబీ సలీం, వైస్ ఎంపీపీ తుమ్మ సంజీవరెడ్డి, సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కూనూరు అశోక్ గౌడ్, టీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కళా బృంధాలచే అవగాహన కార్యక్రమాలు

*ఏటూరు నాగారం, అక్టోబర్ 10, ప్రభాతవార్త:*

మండలంలోని శంకరాజుపల్లి మరియు ఎక్కెల గ్రామాలలో సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులపై మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తూ గోల్కొండ బుచ్చన్న బృంధం కళా



ప్రదర్శనలను సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, కార్యదర్శి అనుముల శకుంతల, ఆడెపు నాగరాజు, ప్రజలు పాల్గొన్నారు.

## ఇంటింటికీ న్యూట్రీషన్ ఫుడ్ సరఫరా

### హాజరైన ప్రత్యేకాధికారి

*మంగపేట అక్టోబర్10, ప్రభాతవార్త*

చిన్న పిల్లలు పోషక ఆహారం అందక పోవడంతో అనేక వ్యాధుల బారిన పడి అనేక ఇబ్బందులు పడుతున్నారని దీనిని దృష్టిలో ఉ ంచుకుని రాష్ట్ర ప్రభుత్వం నుండి అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా న్యూట్రీషన్ ఫుడ్‌ను కమలాపురంలోని చిన్న పిల్లలకు సోమవారం అందించారు. ఈకార్యక్రమానికి మండల ప్రత్యేకాధికారి తుల రవి హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామాలల్లో ఉన్న గర్భిణీలకు పౌష్టికాహారం అందక పోవడంతో కడుపులోనే చాలా మంది పిల్లలు అనారోగ్యంతోనే పుడుతున్నారు. గర్భిణీ సమయంలోనే మహిళలు పౌష్టికాహారం తీసుకుంటే కొంత వరకు దీనిని నియంత్రించ వచ్చని ప్రసవం తర్వాత పుట్టిన పిల్లలకు కూడా చిన్నతనం నుండే పోషకాలు ఉన్న ఆహారాన్ని అందించాలని లేకుంటే వారికి అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయని దీనిని గతంలోనే అనేక మంది వైద్యులు చెప్పినారని ప్రత్యేకాధికారి రవి తెలిపారు. అందులో బాగంగానే ప్రభుత్వం ఈసమస్యను దృష్టిలో ఉంచుకుని పౌష్టికాహారం ఉన్న ఆహారాన్ని అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా కమలాపురంలోని అనారోగ్యంతో ఉన్న పిల్లలకు న్యూట్రీషన్ ఫుడ్ అందించారు. ఈకార్యక్రమంలో మండల అభివృద్ది అధికారి కర్నాటి శ్రీధర్, అంగన్‌వాడీ సూపర్ వైజర్లు, అంగన్‌వాడీ వర్కర్లు తదితరులు పాల్గోన్నారు.



# ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరిస్తాం

## జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ప్రజల సమస్యలను సమగ్రంగా పరిశీలించి తక్షణమే పరిష్కరిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తెలిపారు. సోమవారం గ్రీవెన్స్ డే పురస్కరించుకుని కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల వద్ద నుంచి పలు విజ్ఞప్తులు ఫిర్యాదులు స్వీకరించారు. బచ్చన్నపేట మండలం లక్ష్మాపూర్ గ్రామానికిచెందిన నూకల సిరి తన పదవ తరగతి చదువుతున్నానని వికలాంగురాలు అయినందున పింఛన్ మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా మతిస్థిమితం సరిగా లేని ఆలంపురంకు చెందిన లక్ష్మి వికలాంగురాలు పింఛన్‌మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. రఘునాథపల్లి మండలం నిడిగొండ గ్రామానికిచెందిన గోపగాని లక్ష్మి తనకు ఆసరా పెన్షన్ రావడంలేదని చర్యలు తీసుకోవాల్సిందిగా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలపై అందించిన దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించిన అనంతరం తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని ప్రజలకు తగిన న్యాయం చేకూరుస్తామని తెలియచేశారు. గ్రీవెన్స్‌డేలో అదనపు కలెక్టర్ అబ్దుల్‌హమీద్, జడ్పీ సీఈవో వసంత, డీఆర్‌డీవో పీడీ రాంరెడ్డి, ఆర్డీవోలు మధుమోహన్, కృష్ణవేణి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రీవెన్సుసెల్‌లో కలెక్టర్‌కు వినతి

నెల్లికుదురు,అక్టోబర్ 10,ప్రభాతవార్త

మండలంలో నెలకొన్న భూ సమస్యలను,మునిగలవీడుకు ఎస్సారెస్పీ కాలువ నిర్మాణం చేపట్టాలని కోరుతూ జిల్లా కలెక్టర్ శశాంకు వినతిపత్రం అందచేసినట్లు కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఇసంపెల్లి సైదులు తెలిపారు.ఈ సందర ్భంగా ఆయన మాట్లాడుతూ....మండలంలోని వివిద గ్రామాల్లో దళితులకు ఉండబడిన భూములు ఆక్రమనకు గురైనందున వాటిని భూసర్వే చేయించి, హద్దులు నిర్ణయించి దళితులకు అప్పగించి న్యాయం చేయాలన్నారు. గ్రామాల్లో అంతర్గత రోడ్ల నిర్మాణాలు చేపట్టి,అర్హులైన వారికి పెన్షన్లు మంజూరి చేయాలన్నారు.ఎసీ ్స,ఎస్టీ కుటుంబాలకు 3వందల యూనిట్ల ఉచిత విద్యుత్ అందించాలని ఇలా పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బొల్లికొండ వెంకటయ్య,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# గులాబీ గూటికి చేరిన కార్పొరేటర్



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి చెందిన 31వ డివిజన్ కార్పొరేట్ మామిడ్ల రాజుయాదవ్ టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటిఆర్ సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో ప్రగతి భవన్లో మంత్రి కేటిఆర్ క్యాంపు కార్యాలయంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి కేటిఆర్ పార్టీ కండువా కప్పి గులాబీ కుటుంబంలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్పొరేటర్ రాజుతో పాటు పార్టీలోకి వచ్చిన బిజెపి మాజీ డివిజన్ అధ్యక్షులు పెరుగు సురేష్, బిజెపి సీనియర్ నాయకులు చంద్రపాల్, వేల్పుల బిక్షపతి, అలాగే కాంగ్రెస్ నుండి యూత్ నాయకులు సునిల్, అఖిల్, రాకేష్‌లతో పాటు మొత్తం కార్పొరేట్ రాజుతో కలిసి 50మంది టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి కేటిఆర్ వీరందరికి శుభాకాంక్షలు తెలియజేసి పార్టీ కోసం కష్టపడి పని చేయాలని సూచించారు. అనంతరం చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ కార్పొరేటర్ మామిండ్ల రాజుయాదవ్‌లకు ఆయనతో పాటు పార్టీలో చేరిన వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాజు మాట్లాడుతూ మంత్రి కేసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి పార్టీలో చేరుతున్నామన్నారు. అలాగే హనుమకొండ నగరం ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ నాయకత్వంలో అద్భుతమైన ప్రగతిని సాధిస్తున్నాయన్నారు. వారి నాయకత్వాన్ని రాభోయే కాలంలో బలపర్చేందుకు తన డివిజన్‌కు చెందిన బిజెపి, కాంగ్రెస్ నాయకులను సంప్రదించి వారితో కలిసి నేడు వినయ్‌భాస్కర్ ఆధ్వర్యంలో కేటిఆర్ సమక్షంలో పార్టీలో చేరడం జరిగిందన్నారు. రాభోయే రోజుల్లో ప్రభుత్వ సహకారంతో డివిజన్ సర్వతోముఖాభివృద్ధికి పాటుపడుతామన్నారు. పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన గులాబీ సైనికులందరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్యే నరేందర్, మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి, మాజీ కూడా డైరెక్టర్ మాడిశెట్టి శివశంకర్, పత్తి సంపత్‌రెడ్డి, డివిజన్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వరి పంటలను సందర్శించిన అధికారుల బృందం

చెన్నారావుపేట, అక్టోబర్ 10, ప్రభాతవార్త

వరి పంటలను సంబందిత వ్యవసాయ శాస్త్రవేత్తలతో పాటు అధికారులు సోమవారం సందర్శించారు. నకిలీ వరి విత్తనాలతో పంటలు నష్టపోయాయమని ఇటేవలే మండలంలోని ఎల్లాయిగూడెం, చెరువుకొమ్ముతండా, బోడ మాణిక్యతండా, పదహారుచింతల్‌తండా గ్రామానికి చెందిన రైతులు జిల్లా కలెక్టర్‌కు పిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు జిల్లా కలెక్టర్, జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఆదేశాల మేరకు వరంగల్ డాట్ సెంటర్ కోఆర్డినేటర్ నర్సయ్య, స్థానిక వ్యవసాయ అధికారి కే. అనిల్‌కుమార్‌ల ఆధ్వర్యంలో బృందం సభ్యులు ఆయా గ్రామాలకు చేరుకొని పంటలను పరిశీలించారు. స్థానిక రైతులతో కలిసి పంటల సాగు విధానం ఎలా చేశారో, ఎలాంటి సస్యరక్షణ చర్యలు తీసుకున్నారు. విత్తనాల కొనుగోలు ఎరువుల వాడకం వంటి అనేక విషయాలపైన వారు వివరాలు సేకరించారు. డిఎంటిఎస్‌డిసి రఘు, ఎన్ఎస్ఎస్ కన్సల్టేంట్ సారంగం. టెక్నికల్ ఏవో శశికాంత్ తదితరులు వరి పంటలను సమగ్రంగా పరిశీలించారు. ఇందుకు సంబందించిన సమగ్ర నివేదికను సంబందిత అధికారులతో సంప్రదించి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఇవో రఘు, రైతులు మోహన్, రమేష్, కేశులు, రవి తదితరులు పాల్గొన్నారు.





# వినతులను స్వీకరించిన కలెక్టర్



భూపాలపల్లి, అక్టోబర్ 10, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ భవేశ్‌మిశ్రా జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి వినతులను స్వీకరించారు. అదే విధంగా జిల్లాకు చెందిన 45 మంది తమ సమస్యలను కలెక్టర్‌కు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాలను అందజేశారు. వివిధ సమస్యలపై వచ్చిన వినతులను స్వీకరించి ఆయా విభాగాలకు చెందిన అధికారులకు పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రజల నుండి వచ్చిన వినతులను సత్వరమే పరిష్కరించుటకు అధికారులు తగిన చొరవ చూపాలని ఆదేశించారు.

# వినతులను స్వీకరించిన ఎస్పీ



భూపాలపల్లి, అక్టోబర్ 10, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజాదివస్ కార్యక్రమంలో భాగంగా ఎస్పీ జే సురేందర్‌రెడ్డి ప్రజల నుండి వినతులను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 20 మంది నుండి పిర్యాదులను స్వీకరించి, బాధితుల సమస్యలను తెలుసుకొని సంబందిత పోలీస్ అధికారులు సమస్యలు చట్ట పరిధిలో పరిష్కరించాలని ఆదేశించారు. సామన్య ప్రజలకు జిల్లా పోలీసులు అండగా ఉంటారని అన్నారు. బాధితులను పోలీస్‌స్టేషన్ చుట్టూ తిప్పకుండా సకాలంలో న్యాయం జరిగేలా చేయాలన్నారు. అదే విధంగా సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## బాలికలు విద్యతోపాటు సమాజాన్ని చదవాలి

గార్ల, అక్టోబర్10 ప్రభాతవార్త:

ప్రస్తుత సమాజంలో కొత్తపంతాలలో ఆన్‌లైన్ మోసాలు, బాలికలపై జరుగుతున్న వేధింపులను వ్యక్తిగతంగా ఎదుర్కోవడానికి బాల్య దశ నుండియే విద్యతో పాటు సమాజాన్ని చదువుతు ఆత్మస్థైర్యంతో ఉన్నత స్థాయికి చేరుకోవాలని చైల్డ్ ప్రొటక్షన్ జిల్లా అధికారి వీరన్న, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శారధ అన్నారు. అంతర్జాతీయ బాలికల ధినోత్సవం సందర్బంగా ఐసిడిఎస్ డోర్నకల్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాద్యాయురాలు పుష్పకుమారి అద్యక్షతన మన సమయం, హక్కులు, భవిష్యత్, అనే అంశాలపై బాలికలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈకార్యక్రమంలో వారు మాట్లాడుతు ప్రస్తుతం సమాజంలో అనేక విధాలుగా బాలికలపై లైంగిక పరమైన దాఢులు, మానసిక వేధింపులు, బెదిరింపులు జరుగుతున్నాయని, సమాజంలో జరుగుతున్న అన్నిరకాల విషయాలపై పూర్తి అవగాహన పెంచుకోవాలని సూచించారు. దీ ంతో ఎదురుపడే సమస్యలను పసికట్టడమే కాక వాటి భారినుండి కాపాడుకోవడం జరుగుతుందన్నారు. అపరిచితుల ఫోన్‌కాల్, మెసేజ్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, తీసుకోవాల్సిన జాగ్రత్తలు పట్ల సూచనలు, అవగాహన కల్పించారు. ఎటువంటి సమస్యలు ఎదురైనా 1098టోల్‌ఫ్రీ సమాచారం అందించి రక్షణ పొందాలని కోరారు. అనంతరం భేటి బచావో-బేటిపడావో అనే అంశంపై విద్యార్థీనీలకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాద్యాయురాలు పుష్పకుమారి, చైల్డ్‌హెల్ప్ లైన్ అధికారిణి ఉమారాణి, ఉపాద్యాయురాలు. విద్యార్థినీలు, తదితరులున్నారు.



# బల్దియా ప్రజావాణిలో ప్రజల నుంచి వినతులు

## సమస్యల పరిష్కారానికి అధికారులు బహుదూరం



**పోచమ్మమైదానం, అక్టోబర్ 10, ప్రభాతవార్త**

గ్రేటర్ వరంగల్ మహానగరంలో సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయం కౌన్సిల్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కమీషనర్ పీ. ప్రావీణ్య ప్రజల నుంచి పెద్ద ఎత్తున వినతులు స్వీకరించారు. ఫిర్యాదుల వివరాల్లోకి వెళితే ఇంజనీరింగ్ విభాగం -12, మంచినీటి సరఫరా విభాగం -12, టౌన్ ప్లానింగ్ విభాగం -27, పన్నుల విభాగం -7, ప్రజారోగ్య విభాగం -3, మొత్తం 61 విభాగాల వారీగా అధికారులు ప్రజల నుంచి అందుకున్న వినతుల వివరాలను వెల్లడించారు. ప్రతి సోమవారం బల్దియా కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావాణిలో టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్, పన్నుల విభాగాలకు సంబంధించిన ఫిర్యాదులు ప్రజావాణిలో ప్రజల నుంచి అనేక ఫిర్యాదులు అందుతున్నప్పటికీ సంబంధిత అధికారులు ప్రజలు ఆశించిన స్థాయిలో పరిష్కారాలు చూపడం లేదని ముఖ్యంగా ఫిర్యాదులుచేసిన సమస్యలను మరళ ఆ ఫిర్యాదుచేస్తున్నా ఫలితం మాత్రం శూన్యమని సమస్యలపై ప్రజలు సంబంధిత అధికారులను సంప్రదిస్తే కాలయాపనతో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విభిన్న వాదనలు ప్రజల్లో స్పష్టంగా వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా నగర కమీషన్ చొరవ తీసుకొని సంబంధిత బల్దియా అధికారులను వచ్చిన ఫిర్యాదులు, సమస్యలపై అధికారులను సంప్రదిస్తున్నటువంటి ప్రజలకు త్వరితగతిన సమస్యలు పరిష్కారమయ్యే దిశగా చర్యలుచేపట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్లు రవీందర్ యాదవ్, అనిసుర్ రషీద్, ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, సీహెచ్ఓ శ్రీనివాసరావు, సిటీ ప్లానర్ వెంకన్న, సెక్రటరీ విజయ లక్ష్మి, బయాలజిస్ట్ మాధవరెడ్డి, డిప్యూటీ కమీషనర్‌లు రవీందర్ యాదవ్ ,జోనా, శ్రీనివాస్ రెడ్డి, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్ పలు విభాగాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ వార్త

## పెండింగ్ చలాన్లు తక్షణమే చెల్లించాలి

### వరంగల్ ఎస్సై చిలువేరు.డేవిడ్



**వరంగల్ క్రైం అక్టోబర్10 ప్రభాతవార్త:**
ద్విచక్రంవాహనం పై పెండింగ్ లో ఉన్న చలాన్లు తక్షణమే చెల్లించాలని వరంగల్ ట్రాఫిక్ ఎస్సై చిలువేరు డేవిడ్ అన్నారు. నగరంలో ద్విచక్ర వాహనాల తనికిల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం కమిషనరేట్ ఉన్నతాదికారుల ఆదేశాల మేరకు వాహనాదారులకు పలు సూచనలు ఇచ్చారు. వాహనాలు ఏవైనా నడిపే క్రమంలో సరైన ధ్రువ పత్రాలు ఉండేలా చూసుకోవలని, ఏదైనా ప్రమధాలు జరిగితే ఇన్సూరేన్స్ లాంటి వాటికి ఆటంకం రాకుండా ఉండే అవకాశం ఉంటుందని అన్నారు. హెల్మెట్ ఇన్సూరెన్స్ లాంటావి తప్పకుండా కూడా ఉంచుకోవాలని ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ ట్రాఫిక్ పోలీసు విభాగానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్బంగా పెండింగులో ఉన్న వాహనదారుల చలాన్లు ఫెనాల్టీలు కట్టించారు.

## డాక్టర్ కాళీ ప్రసాద్‌కు

## శుభాకాంక్షలు తెలిపిన నాయిని రాజేందర్ రెడ్డి

**పోచమ్మమైదానం, అక్టోబర్ 10, ప్రభాతవార్త**

ఇటీవల ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఐఎంఏ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా నియామకమైన డాక్టర్ కాళీ ప్రసాద్‌ను గార్డియన్ హాస్పటల్‌లో హన్మకొండ, వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ కాళీ ప్రసాద్ గొప్ప స్నేహశీలి అని ఆయనకు ఈ గౌరవం దక్కడం చాలా సంతోషకరంగా ఉందని భవిష్యత్తులో ఇంకా ఉన్నతమైన స్థానంలో బాధ్యతలు చేపట్టాలని ఆ భగవంతున్ని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో 10వ డివిజన్ కార్పోరేటర్ తోట వెంకటేశ్వర్లు, 5వ డివిజన్ కార్పోరేటర్ పోతుల శ్రీమాన్, హన్మకొండ జిల్లా ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ, టీపీసీసీ సోషల్ మీడియా కార్యదర్శి మహమ్మద్ ముస్తాక్ నేహాళ్ తదితరులు పాల్గొన్నారు.



# టెలీ కాన్ఫరెన్స్ ద్వారా ఉచిత కౌన్సిలింగ్ సేవలు

## సైకాలజిస్ట్ బొజ్జ సురేష్

**సంగెం, అక్టోబర్ 10, ప్రభాతవార్త**

ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవంను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర సైకాలజిస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో మానసిక నిపుణులు సైకాలజిస్ట్‌లచే టెలీ కాన్ఫరెన్స్ ద్వారా ఉచిత కౌన్సిలింగ్ ఇస్తున్న సందర్భంగా మానసికంగా నిరంతర, ఆలోచనలతో కృంగిపోతు వ్యాధి గ్రస్థులకు గురవుతున్న వారికి ఉచిత కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర సైకాలజిస్ట్ అసోసియేషన్ ముఖ్య ప్రతినిధి బొజ్జ సురేష్ తెలిపారు. సంగెం మండల కేంద్రంలో విలేకర్లతో మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాల్లో చాలా మంది తల్లిదండ్రులు చదువుల్లో రాణిస్తాలేమని బాధపడే విద్యార్థులు భార్యభర్తల సమస్యలు ఇంకా ఎన్నో రకాల నిత్య దైనందీన జీవితంలో ఎదుర్కొంటున్న అనేక రకాల సమస్యలపై మానసిక ఒత్తిడికి గురై లేనిపోనివి ఊహించుకొని ఆత్మహత్యలు చేసుకోవడం మత్తు పదార్థాలకు బానిసకావడం, ధైర్యం కోల్పోయి, వ్యాధి గ్రస్థులు, కావడం జరుగుతుందన్నారు. ఇలాంటి మానసిక బాధితులకు మానసిక నిపుణులచే ఉచిత టెలీ కాన్ఫరెన్స్ సదుపాయం ద్వారా ఉచిత కౌన్సిలింగ్ ఇచ్చి మంచి జీవన విధానం పై మార్గదర్శకంత్వం పొందడానికి దారిచూపిస్తుందని కౌన్సిలింగ్ సేవలు, సద్వినియోగం చేసుకోవడానికి 7801078784, 8008200870, నెంబర్లకు ఫోన్ చేసి 24 గంటల పాటు ఉచిత కౌన్సిలింగ్ పొందాలని, ఆయన తెలిపారు. ఈ సమావేశంలో కిషన్, కుమారస్వామి, రాజయ్య, ఏలియా, కృష్ణ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల కుటుంబాలకు అండగా ఉంటాం

### బిఎన్ఆర్‌కెఎస్ జిల్లా అధ్యక్షుడు మూల వీరనర్సింహులు



**మాముసూర్ అక్టోబర్10 ప్రభాతవార్త:**
భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘానికి సంబందించిన కార్మిక కుటుంబాలకు కష్ట సుఖాల్లో అండగా ఉంటామని బిఎన్ఆర్‌కెఎస్ జిల్లా అధ్యక్షుడు మూల వీరపర్సింహులు అన్నారు. సోమవారం భవన నిర్మాణ కార్మికుడు మేస్త్రీ పనిచేసే సంద్ర కుమారస్వామి తల్లి ఎంకమ్మ అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. ఇతర కార్మికుల ద్వారా విషయం తెలుసుకుని తోటి కార్మికులతో కలిసి వారి స్వగ్రామం రాంపూర్‌కు వెళ్లి వారి కుటుంబాన్ని పరమార్శించి తదుపరి కార్యక్రమం జరిగేవరకు అండగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రదాన కార్యదర్శి ఎండి అజీమొద్దీన్, ప్రచార కార్యదర్శి జెరిపోతుల బిక్షపతి, ఇతర నాయకులు కుమార స్వామి, బెన్సన్, రత్నం, తదితరులు పాల్గొన్నారు.

# నాగుర్ల వెంటే మేమంతా..

## నర్సక్కపల్లి ఆరె కుల సంఘం సభ్యుల తీర్మాణం



**నడికూడ, ప్రభాతవార్త:**
నడికూడ మండలం నర్సక్కపల్లి గ్రామంలోని ఆరె కుల సంఘం ఆద్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. నరస్కక్కపల్లి ఆరె కులస్తులు నాగుర్ల వెంకన్న వెంటే ఉంటామని తీర్మాణించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఆరెకుల సంఘం గ్రామ అద్యక్షుడు నాగుర్ల సంతోష్, మాజీ అద్యక్షుడు నాగుర్ల ధర్మారావు, జిల్లా ఉపాద్యక్షుడు వరికెల కిషన్‌రావు మాడ్లాడుతూ నర్సక్కపల్లి గ్రామంలో ఆరెకుల సంఘం అభివృద్ధికి నాగుర్ల వె ంకన్న అనేక రకాలుగా తోడ్పడ్డారని అన్నారు. ఆరెసంఘం భవనానికి ఉచితంగా భూదానం చేసి సంఘం భవన నిర్మాణానికి పది లక్షల నిదులు ఇప్పించారన్నారు. అంతే కాకుండా ఆరె కుల ఆత్మగౌరవ ప్రతీక చత్రపతలి శావాజి మమరాజ్ విగ్రహానికి కృషి చేసి విగ్రహ ఏర్పాటుకు స్థలం ఇప్పించారని అన్నారు. రజాకార్లను ఎదురించిన నర్సక్కపల్లి ముద్దు బిడ్డ సూరావు చందర్రావు విగ్రహన్ని తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేస్తున్న నాయకుడు నాగుర్ల వెంకన్న అని అన్నారు. ఇతర గ్రామాల్లో మల్లక్కపేటలో ఆరె కుల సంఘానికి విరాళం అందించారని అన్నారు. ఆరె కుల సంఘం అబివృద్ధికి ఇన్ని చేసిన నాగుర్ల వెంటే మేమంతా అని సంఘం సభ్యులంతా తీర్మాణం చేయడం జరిగిందన్నారు. కాబట్టి ఇలాంటి నాయకున్ని కొందరు రాజకీయంగా దెబ్బ తీయాలని చూస్తున్నారని అలా చేస్తే సహించేది లేదని వారు హెచ్చరించారు. అంతే కాకుండా ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటి అద్యక్షుడిగా చెట్టుపల్లి శివాజీ నే బలపరుస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆరెకుల సంఘం సభ్యులు నాగుర్ల రవి, వరికెల దేవరావు, మోర్తాల దేవెందర్‌రావు, సురావు కిషన్‌రావు, సురావు బాపూరావు, డెంగు రామారావు, కిషన్‌రావు, కర్ణాకర్, యుగందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ కార్డును క్రమబద్ధీకరణ చేసుకోవాలి

### తహశీల్దార్ రవీందర్ రెడ్డి

**ఎల్కతుర్తి, అక్టోబర్ 10, ప్రభాతవార్త**

శాయంపేట మండల కేంద్రంలో రాష్ట్ర ప్రాజెక్ట్ అధికారి జి. శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఆధార్ కార్డును ప్రయోజనాత్మకంగా చేపట్టిన ఎల్కతుర్తి ఇతర మండాలల్లో ఉన్న ఆధార్ కార్డును ఉపయోగిస్తున్న వారు 2016 ముందు ఉన్న ఆధార్ కార్డును క్రమబద్ధీకరణ చేసుకోవాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ ఆధార్ కార్డు బ్యాంక్ లావాదేవీల కోసం, కులం సర్టిఫికేట్ ఆదాయం బ్యాంక్ ఖాతాలు తెరవడం కోసం భూమి పట్టాల కోసం ఇతర లావాదేవీల కోసం ఆధార్ కార్డును అనుసంధానం చేసుకోవాలని స్తానిక తహశీల్దార్ రవీందర్ రెడ్డి ఈ సందర్భంగా పత్రికకు తెలియజేశారు.


## గుడి ఏర్పాటుకు స్థలం కేటాయించాలి

**భూపాలపల్లి, అక్టోబర్ 10, ప్రభాతవార్త**

భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నాయకపోడ్‌ల ఆరాధ్యదైవమైన లక్ష్మీదేవర గుడి నిర్మాణం కోసం 20 గుంటల భూమిని కేటాయించాలని ఆదివాసీ నాయక్‌పోడ్ సేవా సంఘం నాయకులు సోమవారం కలెక్టర్‌ను కలసి వినతి పత్రం అందజేశారు. కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌ను కలసి వినతి పత్రం అందజేసిన వారిలో కౌని ్సలర్ బద్ది సమ్మయ్య, ఎంపిటిసి బొడ్డు సమ్మయ్య, డివిజన్ గౌరవ అద్యక్షుడు ముంజం సారయ్య, బీముని శరత్‌కుమార్, త్రిజేసి వెంకట్రాజం, డివిజన్ అద్యక్షుడు కాలీనేని సాంబయ్య, ప్రధాన కార్యదర్శి పెద్ది పోషయ్య, మేకల తిరుపతి, గంప వెంకటేష్, బీముని రమేష్ పాల్గొన్నారు.



# జనగామ వార్త



## రాహుల్‌గాంధీ ప్రధాని కావాలి

### –పీసీసీ రాష్ట్రకార్యదర్శి చేపూరి వినోద్

*స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 10, ప్రభాతవార్త:*

రాహుల్‌గాంధీ సంకల్పించిన భారత్‌జోడో యాత్ర దిగ్విజయం చేయాలని రాహుల్‌గాంధీ దేశ ప్రధాని కావాలని పీసీసీ రాష్ట్ర కార్యదర్శి చేపూరి వినోద్



కోరారు. భారత్‌జోడో యాత్ర తెలంగాణకు రాబోతున్న సందర్భంగా స్టేషన ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలో వినోద్ ఆధ్వర్యంలో దైవజనులు సోమ వారం ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈసందర్భంగా వినోద్ మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలోనే పేదలకు న్యాయం జరిగిందని తెలిపారు. బీజేపీ ప్రభుత్వం రోజురోజుకు గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలు పెంచుతూ సామాన్యుని నడ్డి విరుస్తూ కార్పొరేట్ సంస్థలకు కొమ్ము కాస్తుందన్నారు. అదేవిధంగా దేశం లోని ప్రతీ కుటుంబానికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు చాలని కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ అనడం హాస్యాస్ప దమన్నారు. అందుకే బీజేపీ ప్రభుత్వానికి సరైన బుద్ధిచెప్పడానికే రాహుల గాంధీ భారత్‌జోడో యాత్ర సంకల్పించడం జరిగిందన్నారు. దేశాన్నే ప్రభా వితం చేయగల ఈ యాత్ర ద్వారా ప్రజాస్వామ్య బద్ధమైన పరిపాలన కొరకు కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావాలని రాహుల్‌గాంధీ ప్రధాని కావాలని వినోద్ ఈసం దర్భంగా తెలిపారు. కార్యక్రమంలో ఫెలోషిప్ వైస్ ప్రెసిడెంట్ దేవరం, బాల స్వామి, నిర్మలజ్యోతి, యాకుబ్, ఫాస్టర్ కె.ఆనందం, థామస్ పాల్గొన్నారు.

## కార్మికుల హక్కులసాధనకోసం ఉద్యమించేది సీఐటీయు

*జఫర్‌గడ్, అక్టోబరు 10, ప్రభాతవార్త:*

దేశంలో, రాష్ట్రంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం హక్కులసాధనకోసం నిరంతరం కార్మిక ఉద్యమాలు నిర్వహించి వారికి




అండగా ఉండేది సీఐటీయునేనని సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు అన్నారు. సీఐటీయు 8వ మండల మహాసభ మండల కేంద్రంలో నల్లతీగల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఐటీయు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బొట్ల శ్రీనివాస్, రాపర్తి రాజు హాజరై మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై మహాసభలో చర్చించామని, రాబోయే కాలంలో కార్మిక వ్యతిరేక విధానాలపై ఉద్యమాలు నిర్వహిస్తామని, ఈ ఉద్యమాలకు అన్నిరంగాల కార్మికులను ఐక్యం చేస్తామన్నారు. మహాసభలో రైతుసంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య, సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు సుంచు విజేందర్, సీఐటీయు మండల కన్వీనర్ సమ్మయ్య, కమిటీ సభ్యులు ఎండి.పాషా, ఆకుల సారంగం, బోయిన శ్రీనివాస్, సోమయ్య, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్ఏల నిరవధిక సమ్మె..

## ఎమ్మార్వో కార్యాలయం గేటు దిగ్బంధం

*జనగామ, అక్టోబరు 10, ప్రభాతవార్త:*

రాష్ట్రంలో వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలని నిరవధిక సమ్మెచేస్తున్న వీఆర్ఏల సమ్మె సోమవారం 78వ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెలో భాగంగా జనగామ తహసీల్దార్ కార్యాలయం గేటుకు తాళంవేసి దిగ్బంధించి నిరసన వ్యక్తంచేశారు. ఈకార్యక్రమంలో వీఆర్ఏలు ఉత్సాహంగా అధికసంఖ్యలో పాల్గొన్నారు. కేటీఆర్ చర్చించి ప్రభుత్వం ఇచ్చిన హామీలను త్వరలోనే పరిష్కారం అయ్యేవిధంగా చూస్తానని హామీ ఇచ్చారని కానీ నిర్ణీత సమయం చెప్పలేనందున తమ సమ్మె కొనసాగిస్తూ జాక్ తీర్మానించడం జరిగిందన్నారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని విజ్ఞప్తిచేశారు. రెండుమూడు రోజుల్లో జేఏసీతో ప్రభుత్వం చర్చలకు పిలుస్తుందని రాష్ట్ర కమిటీ వేచిచూస్తుందని తెలిపారు. ఒకవేళ ప్రభుత్వం చర్చలకు పిలువని పక్షంలో సమ్మెను ఉధృతం చేయాల్సి ఉంటుందన్నారు. ఈనెల 12న వీఆర్ఏల సమస్యలపై రౌండ్‌టేబుల్ సమావేశం ఉందని, ఇందులో అన్నిరకాల నాయకులు పాల్గొంటారని తెలిపారు. అలాగే 15,16న యాదాద్రినుంచి ప్రగతి భవన్ వరకు పాదయాత్ర కొనసాగుతుందన్నారు. వీఆర్ఏలకు త్వరలో మోక్షం జరుగుతుందని, వీఆర్ఏలు ఎవరుకూడా అధైర్యపడకుండా ధైర్యంగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కోచైర్మన్ మల్లేశ్, జిల్లా కన్వీనర్ శ్రీధర్, మండల అధ్యక్షుడు పి.జలంధర్‌రెడ్డి, శ్రీనివాస్, వెంకటేశ్, జనగామ మండల వీఆర్ఏలు ప్రసాద్, లక్ష్మీనారాయణ, గట్టయ్య, తిరుమల, ఎల్లేశ్, వెంకటమ్మ, ప్రసాద్, తులసమ్మ, రజిత, యాదగిరి, ఉప్పలయ్య, ఎస్.రాజు, రమేష్,సులోచన, బాలరాజు, నర్సింహులు పాల్గొన్నారు.



## సేవయే లక్ష్యంగా విస్తరిస్తున్న సంస్థలయన్స్ ఇంటర్నేషనల్

*జనగామ టౌన్, అక్టోబరు 10, ప్రభాతవార్త:*

ప్రపంచమే ఒకకుటుంబంగా విశ్వమానవ సౌభ్రాతృత్వం లక్ష్యంగా పురోగమిస్తున్న అంతర్జాతీయ సేవా సంస్థ లయన్ ఇంటర్నేషనల్ అని సంస్థ 320ఎఫ్ జిల్లా గవర్నర్ కన్నపరశురాములు అన్నారు. ఆదివారం రాత్రి జనగామ కెమిస్ట్ భవనంలో జరిగిన వేడుకలో జనగామ పట్టణంలో పదవ క్లబ్‌జనగామ బి.బాయిస్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ లయన్స్‌క్లబ్ జనగామ ఆబాద్ వారిచే నూతనంగా విస్తరించిన జనగామ బిబాయిస్ క్లబ్ ప్రారంభోత్సవం కార్యక్రమానికి ఆబాద్ అధ్యక్షుడు బచ్చు రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో చార్టర్ కార్యవర్గ సభ్యుల చేత పదవీ ప్రమాణ స్వీకారం చేయించిన ఉపజిల్లా గవర్నర్ ఎన్.వెంక టేశ్వర్‌రావు మాట్లాడారు. చార్టర్ కార్యవర్గం అధ్యక్షునిగా బుక్కబాల భర ద్వాజ్, చార్టర్ కార్యదర్శిగా లగిశెట్టి కిషోర్, చార్టర్ కోశాధికారిగా కొలిపాక బాలరాజు, వారి కార్యవర్గ సభ్యులచేత ఉపజిల్లా గవర్నర్ పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈసందర్భంగా ఆయన వారి విధులు, బాధ్యతల గురించి వివరించి ప్రతిజ్ఞ చేయించారు. అంతర్జాతీయ అధ్యక్షుడు బ్రియాన్ ఇ శియాన్ పక్షాన నూతన క్లబ్‌చార్టర్‌ను క్లబ్ సభ్యులకు గవర్నర్ ప్రధానం చేశారు. విస్తరణ చైర్మన్ కన్నశ్రీనివాస్, కోచైర్మన్ పబ్బ చంద్రశేఖర్‌కు ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ సర్టిఫికెట్లు, అలాగే గైడింగ్ లయన్స్ పిన్నులను రీజియన్‌చైర్మన్ దోర్నాల వెంకటేశ్వర్లు, ఎ.భిక్షపతిలకు ప్రధానం చేసి వారిని అభినందించారు. వేడుకలో ఎన్.రవీందర్, ప్రభాకర్, చంద్రగిరిప్రసాద్, కుర్రెముల యాదగిరి, అజిత్‌కుమార్, ప్రసాద్‌రావు, ప్రమోద్‌కుమార్, వి.ప్రసాదరావు, జి.ప్రమోద్‌కుమార్, శ్రీరాంశ్రీనివాస్, రాజశేఖర్‌రెడ్డి, జె.రాజేశ్వర్, చంద్రశేఖర్ ఆర్యా, పి.హరికిషన్‌రెడ్డి, పెద్ది వెంకటనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



## భూ సమస్యలను పరిష్కరించేందుకు చొరవచూపాలి

*జఫర్‌గడ్, అక్టోబరు 10, ప్రభాతవార్త:*

ప్రభుత్వం భూసమస్యలను పరిష్కరించేందుకు చొరవ చూపాలని తెలంగాణ రైతుసంఘం జనగామ జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య అన్నారు. సోమవారం జఫర్‌గడ్ మండలకేంద్రంలో రైతుసంఘం ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ అందచేశారు. ఈసందర్భంగా సోమయ్య మాట్లాడుతూ భూమిపట్టా సీలింగ్ భూదాన్ అసైన్ వంటి తప్పుగా ఉంటే వాటిని వెంటనే సరిదిద్దాలని వాస్తవ విస్తీర్ణం కన్నా పాస్‌బుక్‌లోతప్పుగా ఉంటే సరిదిద్దాలన్నారు. ప్రభుత్వ ప్రకటన చూసి రైతులు మీసేవలో దరఖాస్తులు చేసుకుంటే వీటితోపాటు సాదాబైనామా దరఖాస్తు చేసుకున్న వాటిని విచారించి అర్హులైన వారికి పట్టా పాస్‌బుక్కులు ఇవ్వాలన్నారు. తప్పుడు రికార్డులను సరిచేయాలని గ్రామసభల ద్వారా ప్రజాదర్బాల్లో సమస్యలు పరిష్కరించి రియల్ ఏస్టేట్ యజమానులు భూస్వాములు ప్రభుత్వ భూములు ఆక్రమించిన వారు మిగులు భూములు అక్రమంగా అనుభవిస్తున్న వారు ధరణిలో రికార్డులు సరిచేయకుండా ప్రభుత్వంపై ఒత్తిడికి గురిచేస్తున్నారని సంవత్సరాలు గడిచినా రికార్డులు సరిచేయడం లేదన్నారు. కేరళ తరహాలో రుణ ఉపశమన కమిషన్ ఏర్పాటు చేయాలని, బడ్జెట్‌లో నిధులు పెంచాలని డిమాండ్‌చేశారు. ప్రభుత్వ ల్యాండ్‌పులింగ్ అని కొత్తపథకాన్ని అమలు జరుగుతున్న అసెంబ్లీ భూములు బలవంతంగా లాక్కొని అభివృద్ధిచేసి అసైన్‌పట్టాదారులకు 400గజాలు మాత్రమే ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో పి.సమ్మయ్య, నక్కయాకయ్య, ఎండి.షంశుద్దీన్, నల్లతీగల శ్రీను, లక్ష్మీ, నాగరాజు, పాల్గొన్నారు.



## వీఆర్ఏల పేస్కేలు జీవోను తక్షణమే విడుదల చేయాలి

*స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 10, ప్రభాతవార్త:*

తమ డిమాండ్ల సాధనకై రాష్ట్ర వ్యాప్తంగా వీఆర్ఏలు గత 78రోజులుగా నిరవధిక సమ్మెచేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వీఆర్ఏల పేస్కేల్ జీవోను తక్షణమే విడుదల చేయాలని జనగామ జిల్లా వీఆర్ఏల జేఏసీ చైర్మన్ తాళ్లపల్లిజయరాజ్ డిమాండ్ చేశారు. రాష్ట్రకమిటీ పిలుపుమేరకు సోమవారం డివిజన్‌కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం దిగ్బంధం కార్యక్రమంలో జయరాజ్‌పాల్గొని మాట్లాడారు. త్వరలోరాష్ట్ర ప్రభుత్వం వీఆర్‌లేకు తగున్యాయం చేస్తుందని ఆదిశగా తప్పకుండా అడుగులు వేస్తుందన్నారు. తమ మూడు డిమాండ్లు తప్పకుండా పరిష్కరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రెండుమూడు రోజుల్లో జేఏసీతో ప్రభుత్వం చర్చలకుపిలుస్తుందని రాష్ట్ర కమిటీ వేచిచూస్తుందని తెలిపారు. ఒకవేళ ప్రభుత్వం చర్చలకు పిలువని పక్షంలో సమ్మెను ఉధృతం చేయాల్సి ఉంటుందన్నారు. ఈనెల 12న వీఆర్ఏల సమస్యలపై రౌండ్‌టేబుల్ సమావేశం ఉందని, ఇందులో అన్నిరకాల నాయకులు పాల్గొంటారని తెలిపారు. అలాగే 15,16న యాదాద్రినుంచి ప్రగతి భవన్ వరకు పాదయాత్ర కొనసాగుతుందన్నారు. వీఆర్ఏలకు త్వరలో మోక్షం జరుగుతుందని, వీఆర్ఏలు ఎవరుకూడా అధైర్యపడకుండా ధైర్యంగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో మండల జాక్‌చైర్మన్ పాలెపు శ్రీనివాస్, ఎలిశాల రాము, రాజ్‌కుమార్, శివ, కనకయ్య, రాజయ్య, రాజకుమార్, పోచయ్య, రాజు పాల్గొన్నారు.



# హామీలు నెరవేర్చే వరకు పోరాటం ఆగదు

**-విఆర్ఏల జిల్లా జాక్ కన్వీనర్ ఏనుగు రాజబాబు**

**-తహశీల్దార్ కార్యాలయం దిగ్బంధం**

మల్హర్‌రావు, అక్టోబర్ 10, ప్రభాతవార్త

విఆర్ఏలకు ముఖ్యమంత్రి కేసిఆర్ ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు నిరవధిక దీక్షలు, పోరాటం ఆగదని విఆర్ఏల జిల్లా జాక్ కన్వీనర్ ఏనుగు రాజబాబు అన్నారు. విఆర్ఏల రాష్ట్ర జాక్ ఇచ్చిన పిలుపు మేరకు 78వ రోజు దీక్షల్లో భాగంగా సోమవారం మండలకేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయాన్ని మండల విఆర్ఏల జాక్ ఆధ్వర్యంలో దిగ్బంధం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..78రోజుల నుంచి జీతాలు లేక కడుపు మాడ్చుకుంటూ సమ్మె చేస్తున్నా కెసిఆర్‌కు విఆర్ఏలపై కనికరం లేకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం మొండి వైఖరి వీడి పే స్కేల్, వారసత్వపు ఉద్యోగాలు, పదోన్నతుల జీఓను విడుదల చేసి విఆర్ఏలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేకుంటే విఆర్ఏల జాక్ పిలుపుతో రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడికక్కడ ముట్టడి, ధర్నాలు, రాస్తారోకోలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల జెఏసి కో-ఛైర్మన్ నారా రామచంద్రం, సెక్రటరీ నార మధూకర్, విఆర్ఏలు స్వర్ణలత, మహేష్, కుమార్, రవి, లక్ష్మీ, నరేష్, మహర్షి, వీరస్వామి, అంకమ్మ, రాజేష్, సారమ్మ తదితరులు పాల్గొన్నారు.




## విఆర్ఏల సమస్యలు పరిష్కరించకపోవడం నిరంకుశత్వానికి నిదర్శనం..

**-శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు**

**-రెవెన్యూ అధికారులను అడ్డుకున్న విఆర్ఏలు**

కాటారం, అక్టోబర్ 10, ప్రభాతవార్త



గత 78రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా విఆర్ఏలు నిరవధిక దీక్షలు చేపడుతుంటే తెరాస ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేకపోవడం శోచనీయమన్నారు. అసెంబ్లీ, గ్రపతి భవన్ సాక్షిగా విఆర్ఏలకు అనేక హామీలు చ్చిన ముఖ్యమంత్రి కేసిఆర్ విస్మరించడం సరైంది కాదన్నారు. విఆర్ఏలకు ఇచ్చిన హామీలను నెరవేర్చి తెరాస ప్రభుత్వం చిత్తశుద్ధి చాటుకోవాలని డిమాండ్ చేశారు. విఆర్ఏల సమస్యలు పరిష్కరం అయ్యేంత వరకు కాంగ్రెస్ పార్టీ విఆర్ఏల పట్ల అండగా ఉంటుందన్నారు. అదేవిధంగా రాష్ట్ర విఆర్ఏల జాక్ కమిటీ పిలుపు మేరకు 78వ రోజులో భాగంగా విఆర్ఏలు విధులు హాజరయ్యేందుకు వచ్చిన రెవెన్యూ అధికారులను అడ్డుకొని తమగోడును ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరం అయ్యేవిధంగా చొరవ చూపాలని వేడుకున్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి పంతకాని సమ్మయ్య, కొత్తపల్లి సర్పంచ్ అజ్మీర రఘురాం, డిసిసి ప్రదాన కార్యదర్శి కుంభం స్వప్న రెడ్డి, ధన్వాడ మాజీ ఎంపిటీసీ కుమ్మరి అశోక్, నాయకులు కదారి విక్రమ్, ఒంసింగ్,తెప్పెల నరేష్, విఆర్ఏల జిల్లా జాక్ కో-ఛైర్మన్ బందెల జితేందర్, మండల ఛైర్మన్ పట్టి లక్ష్మయ్య, బొడ్డు సతీష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## బిసిఐ నియమాలకు అనుగుణంగా పద్ధతులు అవలంభించాలి

**-అసిస్టెంట్ ప్రాజెక్టు పియు మేనేజర్ అక్కల రమేష్**

రేగొండ, అక్టోబర్ 10, ప్రభాతవార్త

అంతర్జాతీయ స్థాయిలో రైతులకు గుర్తింపు పొందాలంటే రైతులందరూ తప్పకుండా బీసీఐ(మంచి పత్తి విధానాలను) నియమాకాలకు అనుగుణంగా పద్ధతులు అమలు చేయాలని అసిస్టెంట్ ప్రాజెక్టు యూనిట్ మేనేజర్ అక్కల రమేష్ అన్నారు. లింగాల గ్రామంలో గ్రామ కార్యకర్త ఎండి చాంద్ పాషా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరై మాట్లాడారు. మారి స్వచ్ఛంధ సేవా సంస్థ, ప్రజ్వల్ రైతు ఉత్పత్తుల సంఘం సంయుక్తంగా నిర్వహిస్తున్నటువంటి బిసిఐ(బెటర్ కాటన్ ఇనిషియేటివ్) ప్రాజెక్టు ద్వారా అమలు చేస్తున్న రైతులందరూ పత్తి రైతులకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాలంటే బీసీఐ నియమ నిబంధనలకు అనుగుణంగా రైతులు పద్ధతులను అమలు చేయడం వల్ల అంతర్జాతీయ స్థాయిలో రైతులకు గుర్తింపు పొందడం జరుగుతుందని అన్నారు. ఈవిధంగా చేయడం వల్ల నేరుగా పత్తి మార్కెటింగ్ గ్రామాలలో రైతుల వద్ద వచ్చి పత్తిని కొనుగోలు చేస్తారని వివరించారు. కావున రైతులందరూ తప్పకుండా బీసీఐ నియమాలకు, నిబందనలకు అనుకూలంగా పద్ధతులు అవలంభించాలని సూచించారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మామిడిశెట్టి విజయ-మహేందర్, ్రగామ కార్యకర్త కప్పల సంధ్యారాణి, ఉపసర్పంచ్ కోసరి నరేందర్, రైతులు సామ శంకర్, సంతోష్, ఆకుల భద్రయ్య, రాజు, రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.






## సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

మహాముత్తారం, అక్టోబర్ 10, ప్రభాతవార్త



మహాముత్తారం మండలంలోని మీనాజీపేట గ్రామానికి చెందిన ఎగ్గడి మల్లేష్‌కు సిఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రూ.19వేల విలువ గల చెక్కును టిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జెడ్పీ ఛైర్మన్ పుట్ట మధు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా జెడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్‌ల ఆదేశాల మేరకు సోమవారం మీనాజీపేట గ్రామంలో పిఏసిఎస్ వైస్ ఛైర్మన్ వెల్మరెడ్డి అనిల్ రెడ్డి, స్థానిక సర్పంచ్ ముత్యాల రాజు అందజేశారు. ఈకార్యక్రమంలో మీనాజీపేట గ్రామశాఖ అధ్యక్షుడు ముడెత్తుల రవీందర్, తెరాస మండల సీనీయర్ నాయకులు కొండి రాజు, బండి గణేష్, టిఆర్ఎస్ మండల యూత్ ప్రధాన కార్యదర్శి కొమ్మిడి వెంకట్ రెడ్డి, తాటికొండ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు శ్రీనుబాబు పరామర్శ

కాటారం, అక్టోబర్ 10, ప్రభాతవార్త




ఇటీవల కాటారం మండలకేంద్రంలో వివిధ కారణాలతో మృతి చెందిన డోలి మల్లక్క, గడల జక్కయ్య, బొమ్మన లచ్చక్క కుటుంబ సభ్యులను శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు సోమవారం పరామర్శించారు. మృతుల ఆత్మశాంతి చేకూరాలని వారి కుటుంబాలను ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈపరామర్శలో వారివెంట ఎంపిపి పంతకాని సమ్మయ్య, ఎంపిటీసీ జాడీ మహేశ్వరి-రమేష్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు తెప్పెల దేవేందర్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి కుంభం స్వప్న రెడ్డి, చింతకాని మాజీ ఎంపిటీసీ కొసరి భాస్కర్, చీమల రాజు, యూత్ కాంగ్రెస్ డివిజన్ నాయకులు కదారి విక్రమ్, మృతుల కుటుంబ సభ్యులు ఉన్నారు.

## యువకుని అంతిమ యాత్రకు హాజరైన శ్రీనుబాబు

మల్హార్‌రావు, అక్టోబర్ 10, ప్రభాతవార్త

మండలంలోని వల్లెంకుంట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం పోచయ్య కుమారుడు గడ్డం శ్యామ్ తీవ్ర అనారోగ్యంతో సోమవారం మృతి చెందగా విషయం తెలుసుకున్న మంథని ఎమ్మెల్యే, ఏఐసిసి కార్యదర్శి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సోదరుడు దుద్దిళ్ల శ్రీనుబాబు వల్లెంకుంటకు చేరుకొని శ్యామ్ పార్థివ దేహనికి నివాళులర్పించి అంతిమయాత్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్యామ్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. శ్రీనుబాబుతో పాటు వల్లెంకుటం సర్పంచ్ శనిగరం రమేష్, మాజీ జెడ్పీటీసీ కొండ రాజమ్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.




# మావోయిస్టు పోస్టర్‌లతో ప్రజలకు అవగాహన

**-బోడాయిగూడెంలో పోలీసుల కార్డెన్‌సర్చ్**

పలిమెల, అక్టోబర్ 10, ప్రభాతవార్త

పోలీస్ కమ్యూనిటీ కాంటాక్ట్‌లో భాగంగా పలిమెల మండలంలోని బోడాయిగూడెం గ్రామంలో సోమవారం పలిమెల ఎస్ఐ కె.అరున్ ఆధ్వర్యంలో కార్డెన్ సర్చ్‌ను సిబ్బందితో కలిసి నిర్వహించారు. గ్రామంలో ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనంతరం గ్రామ కూడలిలో ఎస్ఐ అరుణ్ ప్రజలతో మాట్లాడారు. మావోయిస్ట్‌ల పోస్టర్‌లను చూపుతూ..మావోలు ఎలాంటి దుశ్చర్యలకైనా పాల్పడే అవకాశం ఉందని, వారికి ఎలాంటి సహకారం చేయవద్దని తెలిపారు. మావోయిస్టులు ప్రభుత్వ విధానాలకు, అభివృద్ధి పనులకు విరోధకులని, ప్రజలను అడ్డుగా మలచుకొని అర్థంలేని సిద్ధాంతాలను ప్రజలపై ప్రేరేపితం చేస్తున్నారని అన్నారు. గ్రామంలోని పిల్లలకు బిస్కట్లు పంపిణీ చేశారు. గ్రామంలోని ప్రజలు ఒకరినొకరూ సహకరించుకోవాలని, ఏదైనా సమస్యలుంటే సామరస్యంగా పరిష్కరించుకోవాలన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా పోలీసులకు తెలుపాలని అన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ అరుణ్ వెంట సివిల్, సిఆర్‌పిఎఫ్ జవాన్‌లు పాల్గొన్నారు.



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# నేత్రదానం..మహాదానం...

**-నేత్రదానం చేసిన నాగపూరి చంద్రమ్మ**

*రేగొండ, అక్టోబర్ 10, ప్రభాతవార్త*



అందరూ అన్ని దానలను చేస్తారూ కానీ..నేత్రదానం చేసిన వారు పునర్జన్మ ఎత్తుతారు. కండ్లు లేని అందులకు చూపునిచ్చి రంగుల లోకాన్ని చూస్తారు. దేవుడు మనిషికి ఇచ్చిన గొప్ప అవకాశం నేత్రదానం ఒక్కటే. అందులో భాగంగానే రేగొండ మండలం రూపిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన నాగపూరి చంద్రమ్మ సోమవారం అకాల మరణం చెందారు. మృతి చెందిన చంద్రమ్మ నేత్రాలు అందులకు ఉపయోగపడాలనే ఆలోచనతో గ్రామానికి చెందిన పల్నాటి రమేష్ అనే వ్యక్తి చంద్రమ్మ కుటుంబ సభ్యులను రెండు గంటల సమయం కేటాయించి నేత్రదానం చేసే విధంగా ఒప్పించారు. వెంటనే ముచ్చర్ల గ్రామానికి చెందిన మండల రవీందర్ అనే వ్యక్తికి ఫోన్ చేసి సమాచారం అందించారు. రవీందర్ తన సొంత వాహనంలో కంటి డాక్టర్‌ను తీసుకువచ్చి నేత్రాలను సేకరించారు. మృతి చెందిన చంద్రమ్మ కండ్లు దానం చేయడంతో వారి కుటుంబ సభ్యులు, గ్రామస్థులు అభినందనలు తెలియజేశారు.

# తహశీల్దార్ సిబ్బందిని దిగ్బంధించిన విఆర్ఏలు

*మహముత్తారం, అక్టోబర్ 10, ప్రభాతవార్త*



విఆర్ఏల జాక్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం మహముత్తారం మండల విఆర్ఏలు 78వ రోజులో భాగంగా మహముత్తారం తహశీల్దార్ ఎస్.సమ్మయ్య, సిబ్బందిని విఆర్ఏలు కార్యాలయానికి వెళ్లకుండా విఆర్ఏలు దిగ్బంధించారు. ఈసందర్భంగా విఆర్ఏలు మాట్లాడుతూ..78రోజులుగా నిరవధిక ధీక్షలు రాష్ట్ర వ్యాప్తంగా విఆర్ఏలంతా చేపడుతున్నా కానీ ప్రభుత్వ పరంగా స్పందన లేదన్నారు. సిఎం ఇచ్చిన హామీలను నెరవేర్చేంత వరకు ధీక్షలను విరమించేది లేదని విఆర్ఏలు స్పష్టం చేశారు. ఈనిరసన కార్యక్రమంలో విఆర్ఏల మండల అధ్యక్షుడు కరుణాకర్, రవీందర్, వెంకటేష్, నాగరాజు, సుప్రియ, వెంకటి, రామయ్య, పోచయ్య, మల్లేష్, రాజశేఖర్, పవన్, రాజు, రాజేందర్, రాజారామ్ తదితరులు ఉన్నారు.

# బీసీ డిగ్రీ గురుకులాల్లో ప్రవేశాలకు ధరఖాస్తుల ఆహ్వానం

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, అక్టోబర్ 10 - ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన బీసీ డిగ్రీ గురుకులాల్లో 2022-23 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు బీసీ గురుకులాల జిల్లా కన్వీనర్ కృష్ణవేణి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 10వ తేదీలోగా ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాల్సి ఉండగా అయితే ఈ నెల 14వ తేదీ వరకు గడువు తేదీని పొడిగించారని, విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# తెరాస పాలనలో ప్రజల బతుకుల్లో మార్పు ఏది...!

**-ఎన్ని కుప్పిగంతులు వేసిన తెలంగాణలో బిజెపి జెండా ఎగరడం ఖాయం..**

**-ప్రజలకు అబద్ధపు హామీలివ్వడం కేసిఆర్ సర్కార్‌కు అలవాటే**

**-ప్రజల దృష్టిని మరల్చేందుకే జాతీయ పార్టీ..**

**-బిజెపి మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి**

*కాటారం, అక్టోబర్ 10, ప్రభాతవార్త*



ఎనిమిది సంవత్సరాలు టిఆర్ఎస్ పార్టీకి అధికారం ఇచ్చిన తెలంగాణ ప్రజల బ్రతుకుల్లో మార్పు ఏదని బిజెపి కాటారం మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి ప్రశ్నించారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ..రాజ్యాంగం కల్పించిన హక్కులతో ప్రజాస్వామ్య దేశంలో పార్టీల పేరు మార్చడం సహజమేనని, కేవలం ప్రచార ఆర్భాటాలతో జాతీయ స్థాయిలో కేసిఆర్, కేసిఆర్ కుటుంబం ఏదో సాధించినట్లు ప్రచార సాధనాల్లో ఊదరగొట్టడం హాస్యస్పదంగా ఉందన్నారు. ప్రజల మనోభావాలతో ఆడుకోవడం, అబద్ధపు హామీలు ఇవ్వడం, ఓట్ల కోసం ఎన్నికల సమయంలో మభ్యపెట్టే మేనిఫేస్టోలు రూపొందించడం కేసిఆర్ కుటుంబానికి అలవాటేనని అన్నారు. టిఆర్ఎస్‌ఉ ప్రజల్లో ఉన్న వ్యతిరేఖ భావనను పక్కదారి పట్టించేందుకే జాతీయ పార్టీ అనే సాకుతో ముందుకు వచ్చినట్లుందన్నారు. వేగంగా ప్రజల్లో మద్ధతు కూడగట్టుకుంటున్న బిజెపిని నేరుగా ఎదుర్కోలేక పార్టీల పేరు మార్పు, హెలికాప్టర్లు, విమానాలు అని ప్రచారం చేసుకుంటూ ప్రజల దృష్టిని మరలిచే యత్నంలో భాగమే ఈతతంగం అని అన్నారు. కేసిఆర్, కేసిఆర్ కుటుంబం ఎన్ని కుప్పిగంతులు వేసినా రానున్న ఎన్నికల్లో బిజెపిని ఎదుర్కొనే అవకాశం ఏమాత్రం లేదన్నారు. ప్రజల మద్ధతుతో తెలంగాణ గడ్డపై సగర్వంగా బిజెపి జెండా ఎగరవేయడం తథ్యం అన్నారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డితో పాటు మండల ప్రధాన కార్యదర్శి పూసాల రాజేంద్ర ప్రసాద్, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బండం మల్లారెడ్డి, సీనియర్ నాయ కులు పాల్గొన్నారు.

# హరితహారం మొక్కలను పరిశీలించిన ఎంపీవో

**-'వార్త' కథనానికి స్పందన**

*ములకలపల్లి, అక్టోబర్ 10 ప్రభాతవార్త:*









తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం లక్ష్యం మండలంలో అబాసుపాలైందని సోమవారం 'వార్త' దినపత్రికలో ప్రచురితమైన 'హరిత లక్ష్యం అభాసుపాలు' అనే శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనికి ఎంపీవో లక్ష్మయ్య స్పందించారు. కొత్త గంగారం అటవీప్రాంతంలో కుప్పలు తెప్పలుగా నాటకుండా పడేసిన హరితహారం మొక్కలను ఆయన పరిశీలించి సంబంధిత విషయాన్ని ఎంపీడీవో నాగేశ్వరరావుకు వివరించారు. సంబంధిత వేలాది మొక్కలు హరితహారం కార్యక్రమంలో నాటకుండా పడేసిన విషయంపై ఆయన సంబంధిత పంచాయతీ ప్రజాప్రతినిధులపై తీవ్రంగా అసహనం వ్యక్తం చేసినట్లు విశ్వసనీయ సమాచారం. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సంబంధిత బాధ్యులపై చర్యలు తీసుకోనున్నట్లు కూడా తెలిసింది. ఇదిలా ఉండగా పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఎంపీవోను నాటకుండా వదిలేసిన మొక్కల విషయంపై ప్రశ్నించగా అక్కడ పడేసిన మొక్కలు మావి కావు అని చెబుతూ జగన్నాధపురం, పాతగంగారంలోని నర్సరీలను పరిశీలించి ఈ విషయాన్ని ఎంపీడీవో నాగేశ్వరరావు దృష్టికి తీసుకువెళ్లగా ఇదే విషయమై ఎంపీడీవోను 'ప్రభాతవార్త' వివరణ కోరగా హరితహారం మొక్కలు నాటకుండా పడవేసినట్లు మా దృష్టికి వచ్చిన విషయం వాస్తవమేనని, పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి సంబంధిత బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునేలా ఉన్నతాధికారులకు నివేదిక వ ం వ్ర తా వు ని వివరణ ఇచ్చారు.

## మండల కేంద్రంలో ప్రభుత్వ భవనాలు నిర్మించాలి

*మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 10, ప్రభాతవార్త:*
గతంలో నూతనంగా ఏర్పడిన చిన్నగూడూరు మండల కేంద్రంలో ప్రభుత్వ స్వంత భవనాలను నిర్మించాలని మండలానికి చెందిన నాయకులు



చిత్తారి సోమన్న, జినక శేఖర్, గంధశిరి శ్రీపాల్, చిత్తారి మహేష్‌లు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రజావాణిలో కలెక్టర్ కె. శశాంకకు వినతిపత్రం అందచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ చిన్నగూడూరు మండలంగా ఏర్పడి 5 సం॥లైనా ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనంలో కొనసాగుతున్నాయని, ప్రభుత్వ భవనాలు లేక మండల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. బ్యాంకు, పోలీస్ స్టేషన్, బస్టాండు, జూనియర్ కళాశాల, తహాశీల్దార్, ఎంపీడీవో, ఇతర శాఖల భవనాలు ఏర్పాటు చేయాలని కోరడం జరిగిందన్నారు.

## తొర్రూరు డివిజన్ ప్రాంత సమస్యలను పరిష్కరించాలి

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, అక్టోబర్ 10, ప్రభాతవార్త:*
జిల్లాలోని నూతనంగా ఏర్పడిన తొర్రూరు డివిజన్ ప్రాంతాలలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఐక్యపోరాట వేదిక కన్వీనర్ తమె ్మర



విశ్వేశ్వరరావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో కలెక్టర్‌కు వివిధ సమస్యలపై నాయకులు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొ ర్రూరు ప్రాంతంలో పేదలు, గిరిజన, దళితులు అత్యధికంగా ఉన్నారని, వైద్య సేవల కొరకు సుదూర ప్రాంతాలకు వెళ్ళాల్సిన అవసరం వస్తుందని, ప్రైవేట్ ఆసుపత్రులకు పోయి వైద్యం చేయించుకోవడం భారంగా మారుతు ఒదన్నారు. తొర్రూరులోనే 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని నిర్మించి అన్ని రకాల వైద్యం అందించాలని కోరారు. ఇప్పటికైనా అధికారులు ఈ సమస్యల పరిష్కారానికై చర్యలు చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొత్తపల్లి రవి, బొల్లం అశోక్, ఆలకుంట్ల సాయిలు, రాజశేఖర్, శ్రీమన్నారాయణ, మహేందర్, లింగ్య, సుధాకర్, దయాకర్, యాకూబ్, సారయ్య, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్ఏల అరెస్టు, పోలీస్ స్టేషన్‌కు తరలింపు

*డోర్నకల్, అక్టోబర్ 10, ప్రభాతవార్త:*
గత కొన్ని రోజుల నుండి రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ శాఖలో గ్రామాలలో విధులు నిర్వహిస్తున్న వీఆర్ఏల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో తహాశీల్దార్ కార్యాలయం ముందు నిరవధిక సమ్మె కొనసాగిస్తున్నారు. సోమవారం మండల కేంద్రంలోని తహాశీల్దార్ కార్యాలయాన్ని నిర్బంధం చేసే క్రమంలో ఎస్సై రాజ్ కుమార్ పోలీస్ సిబ్బందితో అక్కడికి చేరుకొని వీఆర్ఏలకు నచ్చచెప్పే ప్రయత్నం చేసినప్పటికీ ఆందోళన చేయడంతో వారిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.



## అధికారులను అడ్డగించిన వీఆర్ఏలు

**- ప్రభుత్వం సమస్యలను పరిష్కరించడంలో విఫలమవుతుంది**

**- ఆందోళన వ్యక్తం చేస్తున్న వీఆర్ఏలు**

*కురవి, అక్టోబర్ 10, ప్రభాతవార్త:*
రెవెన్యూ శాఖలో గ్రామీణ ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్న వీఆర్ఏల సమస్యలను పరిష్కారం చేయాలని గత కొన్ని రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా తహాశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నారు. దానిలో



భాగంగా సోమవారం మండల కేంద్రంలోని తహాశీల్దార్ కార్యాలయం ముందు వీఆర్ఏలు సమ్మె చేస్తున్న క్రమంలో విధులకు వస్తున్న తహాశీల్దార్ ఇమ్మాన్యుయల్‌ను మా సమస్యలకు పరిష్కారం చూపాలని, ఈ విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాలని అడ్డుకున్నారు. అనంతరం దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా కార్యదర్శి ఎస్ కె. ఖాజా మాట్లాడుతూ వీఆర్ఏల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు సరిత, వినయ్, జ్యోత్స్న, సుజాత, ఉపేందర్, వెంకటేష్, వెంకన్న, నగేష్, నాగరాజు, రమేష్, పాల్గొన్నారు.

## పాఠశాల మరుగుదొడ్ల నిర్మాణానికి శంఖుస్థాపన

*పెద్దవంగర, అక్టోబర్ 10, ప్రభాతవార్త:*
మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద మంజూరైన నిధులతో మండలంలోని చిట్యాల



గ్రామ ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణానికి సోమవారం శంఖుస్థాపన చేశారు. అనంతరం ఎంపీపి ఈదూరి రాజేశ్వరి మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలలో మౌళిక వసతుల కోసం నిధులు మంజూరు చేయడం జరిగిందని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారంతో పాఠ శాలల అభివృద్ధి కోసం కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రావుల శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు ఈదూరి ఐలయ్య, విద్యా కమిటీ చైర్మన్ పోతుగంటి శ్రీశైలం, పంచాయితీ కార్యదర్శి రాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకన్న, నరేష్, వార్డు సభ్యులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

**గంట్లకుంట గ్రామంలో**

మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా మండలంలోని గంట్లకుంట గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణానికి సర్పంచ్ చింతల భాస్కర్ శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈ అశోక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు, పాఠశాల చైర్మన్, తదితరులు పాల్గొన్నారు.

## ఫంక్షన్ హాలు యాజమాన్యం శుభ్రత పాటించాలి

**- మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి రాంమోహన్ రెడ్డి**

*మహబూబాబాద్, అక్టోబర్ 10, ప్రభాతవార్త:*
జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలో ఫంక్షన్ హాలు యాజమాన్యం చెత్తా చెదారం మున్సిపల్ వాహనాల ద్వారా తరలించే విధంగా చర్యలు చేపట్టాలని మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి రాంమోహన్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో ఫంక్షన్ హాలు యాజమానులతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దుకాణా లముందు రోడ్ల పైన చెత్తా చెదారం వేయకుండా వ్యాపారస్తులు కూడా పట్టణ పరిశుభ్రతకు తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి, అధికారులు నవీన్, ప్రవీణ్, సిబ్బంది, పాల్గొన్నారు.



# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## స్కాలర్‌షిప్‌లకు గడువు పొడిగింపు

*మహబూబాబాద్ అగ్రికల్చర్, అక్టోబర్ 10, ప్రభాతవార్త:*
జిల్లా వ్యాప్తంగా మైనార్టీ విద్యార్థినీ విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం స్కాలర్‌షిప్‌ల ధరఖాస్తు కొరకు గడువు పొడిగించినట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి కార్యాలయం నుండి సోమవారం ఒక ప్రకటన వెలువడింది. 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు పోస్టు మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు, ఇంటర్ నుండి పీజీ వరకు మరియు మెరిట్ కం మీన్స్ (బిటెక్, మెడిసన్) స్కాలర్‌షిప్‌లు పొందుటకు ఈ నెల 15 వరకు పొడిగించినట్లు తెలిపారు. ఆసక్తి గల మైనార్టీ విద్యార్థినీ విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా ధరఖాస్తు చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## గ్రామీణస్థాయి క్రీడాకారులను ప్రోత్సహించడం అభినందనీయం

*గార్ల, అక్టోబర్10 ప్రభాతవార్త:*
క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృడత్వాన్ని పెంచుతాయని, గ్రామీణ స్థాయిలో క్రీడానైపుణ్యాలను వెలికితీసేందుకు గ్రామాలలో క్రీడలను నిర్వహించి క్రీడాకారులను ప్రోత్స హించడం అభినందనీయమని తహాశీల్దార్ ఇగతాని రాము అన్నారు. శ్రీవేటవెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్స వాలను పురస్కరించుకొని క్రీడాకారులను, కళాకారుల నైపుణ్యాన్ని వెలికితీయాలనే ఉద్దేశ్యంతో జాంకీరాజు మెమోరియల్ 31వ వార్షికోత్స వం సందర్బంగా బంజార యువజన సేవాసంఘం ఆద్వర్యంలో సోమవారం మండల పరిధిలోని మర్రిగూడెం శ్రీవెంకటేశ్వరస్వామి మినిస్టేడియంలో నాలుగు జిల్లాల స్థాయి కబడ్డీ పోటీలను సంఘం వ్యవస్థాపకులు, రిటైర్డ్ రైల్వే ఉన్నతాధికారి, ఆలయ కమిటి మాజీచైర్మన్ భూక్య కస్నానాయక్, కమిటి సభ్యులు, బిఆర్ఎస్ పార్టి మండల అద్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్,లతో కలిసి ముందుగా క్రీడాజ్యోతిని వెలింగించి క్రీడలను ప్రారంభించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు గ్రామస్థాయిలో నిర్వహించే క్రీడలను వినియోగించుకొని తమనైపుణ్యాన్ని వెలికితీయాలని వారు సూచించారు. క్రీడాపోటీలతో గ్రామాల, క్రీడాకారుల మద్య స్నేహభావం, పెంపొందించుకోవాల్సి న క్రీడానైపుణ్యాలను మెరుగుపరుచుకోవడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. క్రీడాకారులను ప్రోత్స హించేందుకు ప్రతియేటా క్రీడలను నిర్వహించడం, ప్రోత్సా హక బహుమతులు అంది ంచడం అభినందనీయమన్నారు. క్రీడా పోటీలలో నాలుగు జిల్లాలు మాను కోట, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్ జిల్లాలకు సంబందించిన టీంల క్రీడాకారులు తలపడన ున్నారన్నారని సంఘం అద్యక్షులు భూక ్యరాంసింగ్ తెలిపారు. అనంతరం తహాశీల్దార్ రాము క్రీడాకారులతో కబడ్డీ ఆటాడీ ప్రోత్స హించారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అద్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, మాజీ ఎంపిపి లాల్‌నాయక్, సంఘం అద్యక్షులు భూక్య రాంసింగ్, ఉపాద్యక్షులు బాణోత్ చిరంజీవి, గేమ్స్ కార్యదర్శి భూక్య రమేష్, కార్యదర్శి మూడ్ జవహార్‌లాల్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మాళోత్ శాంతికుమార్, నిర్వహకులు భూక్య.హరి, బి.మల్లిబాబు, చిరంజీవి, ప్రముఖులు బూడిద అరుణ్‌గౌడ్, భాను, ఇస్లావత్ రావూజీనాయక్, శేరిపురం సర్పంచ్ ధరావత్ సక్రు, తెలంగాణ యాదవ మహసభ జిల్లా అద్యక్షులు సూత్రపురాజు, పిఈటీలు, పిడిలు, క్రీడాకారులు, పాల్గొన్నారు.



# ఏజెన్సీలో గుబ్బుమంటున్న గుడుంబా ....?

**-అడుగడుగునా ఏ షాపులో చూసినా గుడుంబానే**
**-పచ్చని కుటుంబాల్లో చిచ్చు పెడుతున్న సారాయి మహమ్మారి**
**-గుడుంబా త్రాగి ఎంతో మంది అనారోగ్యంతో ఆసుపత్రి పాలు**
**-మేడారం బెల్లమే గుడుంబాకు దోహదపడుతున్న వైనం**
**-పట్టించుకోకుండా నిర్లక్ష్యం శాఖ ఎక్సైజ్ శాఖ, అధికారులు**
**-తమకెందుకులే అన్నట్లుగా చోద్యం చూస్తున్న పోలీసు అదికారులు**



*తాడ్వాయి, ప్రభాతవార్త :*

ఏజెన్సీ గ్రామాలలో గుడుంబా గుబ్బుమంటుంది. గుడుంబా మహమ్మారి తయారుచేస్తూ కొందరు అమ్మకాలు చేస్తున్నారు. పచ్చని పల్లెల్లో గుడుంబా మహమ్మారి చిచ్చు పెడుతుంది. మలుగు జిల్లాలోని తాడ్వాయి మండలంలో ఏరులై పారుతుంది. అడ్డు అదుపు లేకుండా విచ్చలవిడిగా అమ్మకాలు చేస్తున్నారు. ఏ గ్రామంలో చూసినా గుడుంబా అమ్మకాలే కనిపిస్తున్నాయి. ఏ షాపుకు వెళ్ళినా గుడుంబా వాసనే వస్తుంది. ప్రభుత్వం అనుకున్న లక్ష్యాన్ని రెండేళ్ళకే కనుమరుగైందనే విమర్శలు వస్తున్నాయి. కొందరు స్వార్థపరులు కష్టపడకుండా సంపాదించుకోవాలని బెల్లంతో తయారు చేసిన బెల్లం పానకాన్ని గుడుంబాను పొయ్యిల మీద కాసి గ్రామాలలో లీటర్ చొప్పున విక్రయిస్తున్నారు. మేడారం బెల్లమే ఇందుకు దోహదపడుతుందని విమర్శలు వస్తున్నాయి. దేవతలకు మొక్కులుగా భక్తులు చెల్లించే బెల్లాన్ని మేడారంలో బెల్లం షాపులు పెట్టిన నిర్వహకులు అడ్డదారుల్లో ఈ అమ్మకాలు చేస్తున్నారని అంటున్నారు. లక్షలాది రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.

**-పచ్చనికుటుంబాల్లో చిచ్చుపెడుతున్న గుడుంబా**

పల్లెల్లో గుడుంబా అమ్మకాలు పచ్చని ఇండ్లలో చిచ్చు పెడుతుందంటున్నారు. యువకులు, మహిళలు అనే తేడా లేకుండా గుడుంబాను త్రాగి అనారోగ్యంతో ఆసుపత్రి పాలవుతున్నారు. ఏ పనిలో చూసినా అనారోగ్యంతో మంచం పట్టిన వాళ్ళే కనిపిస్తున్నారు. అన్నం తినకుండా ఉంటారే కానీ గుడుంబా త్రాగుకుండా ఉండలేకపోతున్నారు. వందలాది కుటుంబాలు బానిసలుగా మారాయి.

**-పట్టించుకోని ఎక్సైజ్ శాఖ అధికారులు**

పల్లెల్లో గుడుంబా గుబ్బుమంటున్న, అమ్మకాలు సాగుతున్నా ఎక్సైజ్ శాఖ అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. ముడుపులు ముడుతున్నాయని అందుకోసమే గుడుంబా అమ్మకాలను నిరోధించడం లేదని అంటున్నారు. నెల నెల ముడుపులు ముడుతుండగా వారేందుకు పట్టించుకుంటారు అని పలు గ్రామాల ప్రశ్నిస్తున్నారు. వచ్చే ఆదాయాన్ని వదులుకుంటారా అనే ఆరోపణలు వస్తున్నాయి. ఇదిలా ఉండగా పోలీసు అధికారులు కూడా పట్టించుకోవడం లేదంటున్నారు. "కందకు లేని దురద కత్తిపీటకెందుకు " అనే విదంగా పోలీసు అధికారులు చూసి చూడనట్లుగా వదిలివేస్తున్నారు. దీంతో గుడుంబా అమ్మకాలు మూడు పువ్వులు.. ఆరుగాయలుగా సాగుతున్నాయని అంటున్నారు.



# తప్పుల తడకగా మస్టర్లు...

**సంతకాలు లేకుండానే బిల్లులు...**
**ముగిసిన 13వ విడత సామాజిక తనిఖీ**
**రూ. 1 లక్షా 50 వేలు డబ్బులు రికవరీ**
**హాజరైన ఎంపీపీ రజిత, జడ్పీటీసీ రుద్రమ దేవి**

*వెంకటాపూర్, అక్టోబర్ 10, ప్రభాతవార్త :*

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో మంచి సంకల్పంతో రూపొందించిన మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో అవినీతి అక్రమాలు విలయతాండవం చేస్తున్నాయి. ఏకంగా రూ. 1 లక్షా 50 వేలు డబ్బులు రికవరీ చేశారంటే అవినీతి ఏ మేరకు జరిగిందో అర్థం చేసుకోవచ్చు. వెంకటాపూర్ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో సోమవారం 13వ విడత సామాజిక తనిఖీ జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య, జడ్పీటీసీ గై రుద్రమదేవి అశోక్‌లు ముఖ్య అతిథులుగా హాజరుకాగా అడిషనల్ డిఆర్‌డిఓ బాలకృష్ణ, ఏపిడి వెంకటనారాయణల పర్యవేక్షణలో గ్రామాల్లో జరిగిన ఉపాధిహామీ పనులపై ప్రజా వేధికగా చర్చ జరిగింది. ఈజీఎస్ పనుల్లో అన్ని గ్రామాల్లో తప్పుడు మస్టర్లు, సంతకాల్లో తేడాలు సంతకాలు లేకుండా బిల్లులు చేయడం, మొక్కలు లేకుండా బిల్లుల చేయడం వంటి, బినామీ పేర్లపై డబ్బులు కాజేయడం వంటి పలు అధికారుల అక్రమాలు సామాజిక తనిఖీ బృందాల దృష్టికి వచ్చాయి. గ్రామ సభలో ప్రజల సమక్షంలో అక్రమాలు జరిగినట్లు తీర్మాణాలు తీసుకు వచ్చినా ఉపయోగం లేకుండా పోయింది. పనుల్లో అక్రమాలు జరిగినట్లు నిరూపణ కావడంతో రూ.1.50 లక్షలు రికవరీ చేశారు. గతంలో రకవరీకి ఆదేశించిన సొమ్మును ఇంత వరకు రికవరీ చేయకపోవడంతో మరోసారి అదే పునరావృతం అయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయని పలువురు చర్చించుకున్నారు. అధికారులు అక్రమాలకు పాల్పడిన వారికే అండగా ఉన్నట్లు సామాజిక తనిఖీలో ప్రజావేదిక స్పష్టం చేసింది. అక్రమాలు జరిగినట్లు స్పష్టంగా కనిపిస్తున్నప్పటికీ ప్రశ్నించే వారు లేకపోవడంతో రికవరీపై అధికారులు దృష్టి పెట్టలేదు. దీనిలో ప్రజలకు చెందాల్సిన లక్షల రూపాయల సొమ్మును కొంత మంది ప్రజా ప్రతినిధులు, అధికారులు కాజేసినట్లు విమర్శలు వెల్లువెత్తాయి. అవినీతి అదికారుల కారణంగా తమకు తీరని అన్యాయం జరిగిందని ఈజీఎస్ కూలీలు ఆవేదన చెందుతున్నారు. ఏదీ ఏమైనా కాజేసిన డబ్బులు అవినీతి అధికారుల నుండి కక్కించి పర్యవేక్షణ అధికారులు తమ చిత్తశుద్ధి చాటుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. ఈ సామాజిక తనిఖీలో విజిలెన్స్ అధికారి రాజశేఖర్, ఎస్టియం వేణు, ఎస్ఆర్పీలు రమేష్, సుధాకర్, నరసయ్య, క్వాలిటి కంట్రోల్ అధికారులు రామనాథం, ధరమ్ సింగ్, ఎంపీడీఓ శ్రీనివాస్, ఏపిఓ సునీత, ఈసీ సురేష్, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.



# పంట నష్టపోయిన ప్రత్తిరైతును ఆర్ధికంగా ఆదుకోవాలి

*గార్ల, అక్టోబర్10 ప్రభాతవార్త:*

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న అకాల వర్షాల కారణం ప్రత్తిపంటలు దెబ్బతిన్నాయని, నష్టపోయిన పత్తిరైతులను ఆర్ధికంగా ఆదుకోవాలని లంబాడి హక్కుల పోరాట సమితి మండల అద్యక్షులు గంగావత్ అశోక్‌నాయక్ ప్రభుత్వాన్ని కోరారు. మండల పరిధిలోని చిన్నకిష్టాపురం గ్రామంలో నష్టపోయిన పత్తిపంటలను సోమవారం రైతులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి పంటలు వేసి నిత్యం కష్టపడి కాపాడుకోవడం జరుగుతుందని, కాని అకాలంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో కాసిన కాయలు కాస్తా కుళ్ళిపోయి నల్లబడిపోయాయన్నారు. చేతికందాల్సిన సమయంలో పంటకాస్తా దెబ్బతినడంతో రైతు దిగాలుపడి పోతున్నాడని, అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి పండించిన పంటకాస్తా దెబ్బతినడంతో మనో వేధన చెందుతున్నాడని ఆవేధన వ్యక్తం చేశారు. పంట నష్టపోయిన రైతుకు ఎకరాకు 50వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించి ఆదుకో వాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో రైతులు భావ్‌సి ంగ్, సేనా, అశోక్, రూప్లా, హరికిషన్, సంతు, చత్రు, తదితరులు ఆయన వెంట ఉన్నారు.



# తొర్రూరు వార్త

# కేసిఅర్ ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలి

*నర్సింహులపేట,అక్టోబర్ 10,ప్రభాతవార్త*

విఅర్ఏల సమస్యలు పరిష్కరిస్తామని నిండు అసెంబ్లీలో ముఖ్యమంత్రి కేసిఅర్ ప్రకటించి నేటివరకు కూడ సమస్యలు పరిష్కరించకపోవడం



సిగ్గుచేటని విఅర్ఏల జేఏసీ చైర్మెన్ రాంబాబు అన్నారు.సోమవారం విఅర్ఊల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గత 78రోజుల నుండి అందోళన చేస్తున్నప్పటికి ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు తహశీల్దార్ కారా ్యలయానికి విదులకోసం వస్తున్న అధికారులను లోనికి వెళ్ళకుండా నిర్భందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ప్రభుత్వం తమన్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఆందోళన చేస్తున్న క్రమంలో మనస్ధాపానికి గురై 52మంది విఅర్ఏలు చనిపోయినప్పటికి ప్రభుత్వానికి మార్పు రాకపోవడం సరికాదన్నారు.ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి తమ న్యాయం డిమాండ్లను నెరవేరా ్చలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో విఅర్ఏలు ఉప్పలయ్య, లలిత, జనార్ధన్, దివ్య, మల్లయ్య, కృష్ణమూర్తి, ఇర్ఫాన్, బిక్షం, వెంకట్‌నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రసీదులు లేకుండ ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు

*నర్సింహులపేట,అక్టోబర్ 10,ప్రభాతవార్త*

ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతులకు పర్టిలైజర్సు,పెస్టిసైడ్సు విక్రయిస్తే తప్పనిసరిగ్గా సంబంధిత రసీదులను ఇవ్వాలని మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ తెలిపారు.సోమవారం రైతు వేధిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...మండలంలోని ఎరువులు షాపుల డీలర్లు ప్రభుత్వం నిర్దేశించిన ధరలకు అంద ేచేయాలని,ఏలాంటి బిల్లులు లేకుండా విక్రయించోద్దని నిబందనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓలు మౌనిక,కరిష్మా తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

*మరిపెడ, అక్టోబర్ 10, ప్రభాతవార్త:*

మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాలలో రాణించాలని మరిపెడ ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మ అన్నారు. సోమవారం మున్సిపాలిటీ కేంద్రంలోని సీతారాంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు డి. మాధురి అధ్యక్షతన అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆడపిల్లలను పుట్టనిద్దాం చదవనిద్దాం, ఎదగనిద్దాం అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. బేటి బచావో బేటి పడావో అనే అంశంపై విద్యార్థుళకు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మహిళలు వంటింటికే పరిమితం కాకుండా సాంఘీకంగా, రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి, చైల్డ్‌లైన్ 1098 కౌన్సిలర్ అరుణ, కోఆర్డినేటర్ కళ్యాణి, అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## గూడూరులో విఆర్ఎల గేట్ ధర్నా

*గూడూరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త*

తమకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మండలంలోని విఆర్ఎలు సోమవారం స్థానిక తహసిల్ కార్యాలయం వద్ద గేట్ ధర్నా నిర్వహించారు. విఆర్ఎల రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా మండలంలోని విఆర్ఎలు కూడా చేపట్టిన సమ్మె సోమవారం నాటికి 78వ రోజుకు చేరుకుంది. కార్యాలయం ముందే టెంటు వేసుకొని కూర్చుంటున్న విఆర్ఎలు పలు రూపాల్లో తమ నిరసనలు వ్యక్తం చేస్తున్న విశయం తెలిసిందే. కాగా సోమవారం కార్యాలయ మేన్ గేటు మూసివేసి విఆర్ఎలు నిరసన తెలిపారు. విధి నిర్వహణకై కార్యాలయానికి వచ్చిన డిటి నాగారజు, ఎఎస్ఓ సుమలత, ఎంఆర్ఐ మల్లయ్య తదితర సిబ్బందిని కార్యాలయంలోనికి వెళ్లకుండా అడ్డుకున్నారు. చేసేదిలేక అధికారులు గేటు బయటనే కుర్చీలు వేసుకొని కూర్చోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. సిఎం కెసిఆర్ ఇచ్చిన హామీ ప్రకారం విఆర్ఎలకు పేస్కేలు వర్తింపుతో పాటు ఇతర సర్వీస్ బెనిఫిట్స్‌ను కల్పించాలని, సంబంధిత జిఓలను వెంటనే జారీ చేయాలని విఆర్ఎలు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో విఆర్ఎల జెఎసి జిల్లా కోకన్వీనర్ దారావత్ జుంకీలాల్‌తో పాటు మండల జెఎసి నాయకులు, విఆర్ఎలు పాల్గొన్నారు.







## సిఐ యాసిన్‌కు శుభాకాంక్షల వెల్లువ

*గూడూరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త*

గూడూరు సిఐ ఎస్‌కె యాసిన్ పుట్టినరోజు సందర్భంగా సోమవారం



పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. తొలుత మహబూబాబాద్‌లోని సబ్‌డివిజన్ కార్యాలయంలో నిర్వహించిన పుట్టినరోజు వేడుకలో డిఎస్పీ సదయ్య, గూడూరు ఎస్ఐ సతీష్‌తో పాటు పలువురు యాసిన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గూడూరులోని ఆయన కార్యాలయంలో పలువురు రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతనిధులు, అధికారులు, యాసిన్‌ను కలిసి బొకేలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వేం వెంకటకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బర్త్‌డే కేక్ కట్ చేసి ఆ పార్టీ నాయకులు సిఐ యాసిన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కాగా తనకు శుభాకాంక్షలు తెలిపిన వారికి సిఐ యాసిన్ ధన్యవాదాలు తెలిపారు.

## ఆదివాసీలకు స్వయం ప్రతిపత్తి కల్పించాలి

*గూడూరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త*

ఆదివాసీలకు సర్వాధికార స్వయం ప్రతిపత్తిని కల్పించాలని, అప్పుడే పాలకులు ఆదివాసీ యోధుడు కొమురంభీం ఆశయాలను నెరవేర్చిన వారవుతారని ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పెనుక ప్రభాకర్ అన్నారు. మండలంలోని మట్టెవాడ గ్రామంలో కొమురంభీం యూత్, ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొమురంభీం 82వ వర్ధంతి వేడుకలను సోమవారం నిర్వహించారు. ఈమేరకు గ్రామంలోని కొమురంభీం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ పెత్తందారీ వ్యవస్థ కింద నలుగుతున్న తన జాతి విముక్తి కోసం స్వయం పాలన లక్ష్యంగా పోరాటాలు చేసిన కొమురంభీం స్పూర్తితో ఆదివాసీలు తమ హక్కుల కోసం ఉద్యమించాలన్నారు. హైదరాబాద్ జూబ్లీ హిల్స్‌లో తెలంగాణా ప్రభుత్వం ఇటీవల ఆదివాసీ భవనం ఏర్పాటు చేయడం సంతోషకరమే అయినప్పటికీ ఆయన ఆశయాలు నేరవేర్చే దిశగా చర్యలు చేపట్టకపోతే ఆ భవనానికి సార్థకత లేదన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఈసం సంధ్యసూర్యనారాయణ, గ్రామ దొర బిజ్జ పొట్టయ్య, పటేల్, మాజీ ఎంపిపి రేగ వెంకటేశ్వర్లు, యూత్ అధ్యక్షుడు ఈసం రమేష్, పెసా మొబిలైజర్ సమ్మయ్య, ఎటిఎ మండల అధ్యక్షుడు వెంకన్న, శ్రీను, రమేష్, సాంబయ్య, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.



## పోడుభూములన్నింటికి హక్కుపత్రాలు ఇవ్వాలి

### గంగారం ఎంపిపి సువర్ణపాక సరోజన

*గంగారం, అక్టోబర్ 10, ప్రభాతవార్త*

సాగులో ఉన్న పోడు భూములన్నింటికీ ప్రభుత్వం హక్కుపత్రాలు మంజూరు చేయాలని గంగారం ఎంపిపి సువర్ణపాక సరోజనజగ్గారావు విజ్ఞప్తి చేసారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అటవీ హక్కుల చట్టం ప్రకారం అర్హులందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా సమగ్ర సర్వే జరిపించి అటవీ అధికారులు పారదర్శకంగా ధరఖాస్తుల పరిశీలన చేపట్టాలన్నారు. ధరఖాస్తు చేసుకున్న ప్రతి పోడు రైతుకు హక్కు పత్రం జారీ చేయాలన్నారు. శాటిలైట్ మ్యాపుల పేరిట గిరిజనులను వేధించడం సరికాదన్నారు. పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, ములుగు ఎమ్మెల్యే సీతక్కల ఆధ్వర్యంలో కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన పోరాటాల ఫలితంగానే తెలంగాణ ప్రభుత్వం పోడుదారులకు పట్టాలు ఇచే ్చందుకు ముందుకొచి ్చందన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు గిరిజనులు సాగు చేస్తున్న భూముల జాబితాను రూపొందించి జిల్లా కలెక్టర్‌కు నివేదించాలని కోరారు. సంబంధిత శాఖల అధికారులు గ్రామాల వారీగా చేపట్టిన సర్వేను పారదర్శకంగా కొనసాగించాలని కోరారు.



## మునుగోడు ఉప ఎన్నికల్లో బిజెపిదే విజయం

*మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 10, ప్రభాతవార్త:*

త్వరలో జరగనున్న మునుగోడు ఉప ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి రాజగోపాల్‌రెడ్డి గెలుపు ఖాయమని మండల వైస్ ఎంపీపి, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి యల్ది మల్లయ్య గౌడ్ ఆశాభావం వ్యక్తం చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ముత్యాలమ్మ గుడి దేవాలయంలో బిజెపి నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ఉన్నచోట అభివృద్ధికి అడ్డుపడుతుందని రాజీనామా ద్వారా మునుగోడు ప్రాంతం అభివృద్ధి చెందుతుందని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన పదవికి రాజీనామా చేయడంతో ఉప ఎన్నిక వచ్చిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నామరూపాలు లేకుండా పోతుందని, మొఖం చెల్లని టీఆర్ఎస్ బిఆర్ఎస్‌గా మారిందని, ఈ ఉప ఎన్నికల్లో బిజెపి గెలవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో ముల్లంగి ప్రతాపరెడ్డి, ఆకుల శ్రీనివాస్, యశ్వంత్, క్యాచువల్ శ్యామ్ సుందర్ శర్మ, తేళ్ల యాకన్న, వెంకన్న, పాల్గొన్నారు.



## గిరిజన సంక్షేమ శాఖలో దళారీ వ్యవస్థను అరికట్టాలి

*మహబూబాబాద్, అక్టోబర్ 10, ప్రభాతవార్త:*

జిల్లాలో గిరిజన సంక్షేమ శాఖలో దళారీ వ్యవస్థను అరికట్టాలని లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాజావత్ వాసునాయక్ అన్నారు. సోమవారం జిల్లా కేం ద్రంలోని గిరిజన సంక్షేమ శాఖ జిల్లా అధికారికి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా పండుగ రోజు అధికారుల అనుమతి లేకుండా గిరిజన వసతి గృహంలో ధావత్ చేసుకున్న జూనియర్ అసిస్టెంట్ సోమానాయక్‌తో పాటు సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని గిరిజనాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉండాలని పోడు భూములకు తక్షణమే పట్టాలివ్వాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బోడ రమేష్ నాయక్, బాలాజి, శ్రీనివాస్, రవి, హాతిరాం, పాల్గొన్నారు.



## 12న వాహనాల బహిరంగ వేలం

*గూడూరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త*

స్థానిక ఎక్సైజ్ స్టేషన్‌లో వివిధ కేసుల కింద సీజ్ చేసి ఉంచిన మోటారు వాహనాలను ఈనెల 12 బహిరంగ వేల వేసేందుకు నిర్ణయించినట్లు సిఐ భిక్షపతి తెలిపారు. నల్లబెల్లం, నాటుసారాయి తరలిస్తుండగా వీటిని సీజ్ చేయడం జరిగిందన్నారు. వేలం వేసే వాటిలో రెండు కార్లతో పాటు మూడు ఆటోలు, 20 ద్విచక్రవాహనాలు ఉన్నాయని సిఐ తెలిపారు. వేలంలో పాల్గొన దలచినవారు గూడూరు ఎక్సైజ్ స్టేషన్‌లో స్వయంగా సంప్రదించాలని సిఐ కోరారు.

## పట్టాలిస్తామన్న ప్రభుత్వం పంటను ధ్వంసం చేస్తుంది

### - తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మేక వీరన్న

*బయ్యారం, అక్టోబర్ 10, ప్రభాతవార్త:*

పోడు భూములకు పట్టాలిస్తామన్న ప్రభుత్వం రైతులు సాగుచేసుకుంటున్న పంటలను ధ్వంసం చేస్తుందని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మేక వీరన్న ఆరోపించారు. సోమవారం మండలంలోని పందిపంపుల గ్రామంలో రైతులు సాగుచేసుకుంటున్న మొక్కజొన్న పంటను అటవీశాఖాధికారులు ధ్వంసం చేయగా సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు కాటబోయిన శ్రీనివాస్‌తో కలిసి నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పోడు భూములకు పట్టాలిస్తామని చెబుతూ మరోప్రక్క రైతుల పంటలను ధ్వంసం చేయడమేమిటని రాంబాబు అనే రైతు పంట ధ్వంసం చేయడంతో నష్టపోయాడని, ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి సారిక శ్రీనివాస్, రైతుసంఘం నాయకులు కళింగరెడ్డి రాజు, కృష్ణమూర్తి, రైతులు, పాల్గొన్నారు.



